


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 349 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | బుధవారం | 21 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-

### అక్టోబర్ 15న శ్రీ పైడితల్లి అమ్మవారి
## సిరిమాను ఉత్సవం

**రాష్ట్ర పండుగగా అమ్మవారి జాతర మహోత్సవాలు**
**అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు : ఇ.ఓ. వెల్లడి**



విజయనగరం, **విశ్వంవాయిస్ న్యూస్** ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.వి.వి.ప్రసాదరావు వెల్లడించారు. సెప్టెంబర్ 20న ఉదయం 8 గంటలకు చదురుగుడి వద్ద పందిరి రాట, మండల దీక్షతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, అదే రోజు ఉదయం 11 గంటలకు వనం గుడి వద్ద ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 30వ తేదీన వనం గుడి వద్ద ఉదయం 8 గంటలకు నిర్వహించే చండీ హోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణతో ఉత్సవాలు ముగియ నున్నాయని పేర్కొన్నారు. తోలేళ్ల ఉత్సవం అక్టోబర్ 14వ తేదీ

**మిగతా 2లో..**

### ఎమ్మెల్సీ కవిత
## బెయిల్‌పై ఉత్కంఠ

**రంగంలోకి టాప్ లాయర్లు**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** కొన్ని రోజులుగా మాజీ మంత్రి కేటీఆర్ పదేపదే కామెంట్ చేస్తున్నారు. ఇప్పటికే కింది కోర్టులు ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన నేపథ్యంలో, మంగళవారం సుప్రీంకోర్టులో రెగ్యూలర్ బెయిల్ పై విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత 150రోజులకు పైగా తీహార్ జైల్లో ఉంది. స్కాంలో ఉన్న కింగ్ పిన్స్ లో కవిత కూడా ఒకరని, సౌత్ గ్రూప్ ను లీడ్ చేసింది కవిత అంటూ ఈడీ, సీబీఐలు ఆరోపిస్తున్నారు. ఈడీతో పాటు జైల్లోనే సీబీఐ కూడా అరెస్ట్ చేసిన నేపథ్యంలో అన్ని కేసుల్లో

**మిగతా 2లో..**

### 'కోల్‌కతా కేసు'పై న్యాయం జరిగేలా
## జోక్యం చేసుకోండి



**'కోల్‌కతా కేసు'పై పద్మ అవార్డు గ్రహీతలు**
**ప్రధాని మోడీకి 70 మంది లేఖ**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : గత వారం కోల్‌కతాలోని ఒక ఆస్పత్రిలో యువ వైద్యురాలిపై జరిగిన దారుణమైన లైంగికదాడి, హత్య కేసులో కనీసం 70 మంది పద్మ అవార్డు గ్రహీతలు స్పందించారు. ప్రధాని

**మిగతా 2లో..**

### ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయుల మృతికి
## ఆర్థిక సాయం, ఉద్యోగం



**రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ**
**మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు వాగుదాటుతూ మృతి చెందడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**మిగతా 2లో..**



## గ్రామాల్లో మళ్ళీ అభివృద్ధి
# వెలుగులు

**పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తాం**

**ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏమి అవసరమో గుర్తిస్తాం...సదుపాయాలు కల్పిస్తాం**

**వచ్చే జనవరి నుండి జన్మభూమి 2.0 కార్యక్రమం**

**గ్రామాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేస్తాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు**

**పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా రూ.500 కోట్లు విడుదల చేస్తున్నామన్న సీఎం**

**సమీక్షకు హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అధికారులు**

**పంచాయతీరాజ్ శాఖలో తీసుకుంటున్న నిర్ణయాలు, సంస్కరణలను సీఎం చంద్రబాబుకు వివరించిన డిప్యూటీ సీఎం పవన్**


**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 2014-19 మధ్య చేపట్టిన పలు కార్యక్రమాల ద్వారా నాడు గ్రామాల రూపు రేఖలు మార్చితే....గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి గ్రామాలను సమస్యలకు కేంద్రాలుగా మార్చిందని సీఎం అన్నారు. మళ్లీ గ్రామాల్లో వెలుగు తెచ్చేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు పంచాయతీ రాజ్ శాఖకు జవసత్వాలు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి

**మిగతా 2లో..**

### ఎపిలో భారీవిస్తరణకు హెచ్ సిఎల్
## సన్నాహాలు!

**మరో 15 వేల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు**
**మంత్రి లోకేష్ తో భేటీ అయిన హెచ్ సిఎల్ ప్రతినిధులు**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ హెచ్ సిఎల్ ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు సిద్ధమైంది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్ సిఎల్ ప్రస్తుతం 4,500 మందికి ఉద్యోగాలు కల్పించింది. రాష్ట్రంలో భారీఎత్తున విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు హెచ్ సిఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శివ శంకర్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ వెల్లడించారు. హెచ్ సిఎల్ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తో సమావేశమయ్యారు. ఎపిలో విస్తరణ ద్వారా మరో 5500 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్ సిఎల్ ప్రతినిధులు తెలిపారు. ఫేజ్ 2 లో భాగంగా నూతన కార్యాలయ భవనం

**మిగతా 2లో..**

### ఆధునిక సాంకేతికతో ఇళ్ల నిర్మాణాల
## నాణ్యతా ప్రమాణాలు

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపర చర్యలు**

**రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఆధునిక సాంకేతికతో ఇళ్ల నిర్మాణాల నాణ్యతా ప్రమాణాల తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ విచారణ జరుగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్‌టీఆర్ జిల్లా గృహ నిర్మాణ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి కొలుసు

**మిగతా 2లో..**

### రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో
## రాజీవ్ జయంతి



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు, ఎపిసిసి మాజీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి హాజరైనారు. ఈ సందర్భంగా

**మిగతా 2లో..**




### కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై
## లైంగిక దాడే..

**శరీరంపై తీవ్రమైన గాయాలు**

**కోల్‌కతా వైద్యురాలి పోస్ట్‌మార్టం నివేదిక**

**నిందితుడికి లై డిటెక్టర్ టెస్ట్..సీబీఐకి హైకోర్టు అనుమతి**

**ట్రైనీ వైద్యురాలి డైరీలో ఏముంది..?**

**కోల్‌కతా** : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన లైంగికదాడి, హత్యకు సంబంధించిన పైశాచిక ఘటనలో బాధితురాలి పోస్ట్‌మార్టం నివేదిక దిగ్భ్రాంతి కలిగించే వాస్తవాలను బయట పెట్టింది. 'ఇండియా టుడే' పత్రికకు లభించిన అటాప్సీ నివేదిక ప్రకారం వైద్యురాలిపై లైంగిక దాడి జరిగిందని, ఆమె శరీరంపై తీవ్ర గాయాలు ఉన్నాయని రూఢ అయింది. మృతురాలి తల, ముఖం, మెడ, చేతులు, జననేంద్రియంపై 14 గాయాలు ఉన్నాయని ఆ నివేదిక తెలిపింది. 'బాధితురాలి గొంతు నొక్కడంతో ఉక్కిరిబిక్కిరి అయి మరణించింది. దీనిని హత్యగానే పరిగణించాలి. ఆమెను బలత్కారం చేయడాన్ని బట్టి చూస్తే లైంగిక దాడి జరిగిందనే భావించాలి. జూనియర్ వైద్యురాలి జననేంద్రియంపై తెల్లని, చిక్కటి, జిగట ద్రవం కన్పించింది. ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టింది. రక్తస్రావం జరిగింది. శరీరంలో ఫ్రాక్చర్స్

**మిగతా 2లో..**

## జాంపేట బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవం

4



### విజయవాడలో ఘనంగా
## చేనేత ఫ్యాషన్ షో

**జాతీయ చేనేత ప్రదర్శన వేదికగా కేక పుట్టించిన ర్యాంప్ వాక్**

**నగర వాసుల నుండి మునుపెన్నడూ చూడని ఆదరణ: సవిత**

**చేనేత కార్మికల ఆర్థికాభివృద్ధి కోసం కార్యాచరణ: సునీత**

**విశిష్టమైన చేనేత కళపై ప్రజల్లో చైతన్యం: రేఖారాణి**




**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** జాతీయ చేనేత ప్రదర్శన వేదికగా విజయవాడలో నిర్వహించిన హ్యాండ్లూమ్స్ ఫ్యాషన్ షో ఆహూతులను ఆకర్షించింది. విభిన్న రాష్ట్రాలకు చెందిన నూతన చేనేత వస్త్ర శ్రేణితో పడతులు చేసిన ర్యాంప్ వాక్ అదరహో అనిపించింది. చేనేత సంస్కృతి సంప్రదాయాలతో విజయవాడ మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జాతీయ చేనేత ప్రదర్శన నగర వాసుల విశేష ఆదరణను పొందింది. ముగింపు వేడుకలను పురస్కరించుకుని

**మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## సిరిమాను ఉత్సవం

సోమవారం, ఉత్సవాల్లో ప్రధానఘట్టమైన సిరిమాను ఉత్సవం అక్టోబర్ 15వ తేదీ మంగళవారం జరుగుతాయని తెలిపారు. శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల వివరాలను మంగళవారం ఆయన ఇక్కడ అన్నప్రసాద భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావుతో కలసి మీడియాకు వివరించారు. అమ్మవారి అర్ధ మండల దీక్షలు అక్టోబర్ 10 నుంచి ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 22న పెద్ద చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తామని, 29న ఉయ్యాల కంబాల ఉత్సవం నిర్వహిస్తామని చెప్పారు. అక్టోబర్ 27న కలశ జ్యోతి ఊరేగింపు వనం గుడి వద్ద నుండి జరుగుతుందని తెలిపారు.

పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం 2019లోనే గుర్తించి ప్రకటించిందని, దీనిపై జి.ఓ. నెం. 108 జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కూడా పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారి జాతర ఉత్సవాల గురించి ఆలయ అనువంశిక ధర్మకర్త, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు, స్థానిక శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ లకు ఇప్పటికే తెలియజేశామని వెల్లడించారు. ప్రభుత్వం తరపున ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేయాలని కోరామని చెప్పారు. అమ్మవారి జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయనున్నట్లు ఇ.ఓ. చెప్పారు. ఉత్సవాల నిర్వహణపై త్వరలోనే జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఒక సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించు కునేందుకు లక్షలాది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు మాట్లాడుతూ దసరా ముగిసిన వెంటనే వచ్చే మంగళ వరం అమ్మవారి సిరిమాను జాతర నిర్వహించడం సంప్రదాయం గా వస్తోందని ఆ ప్రకారమే ఈ ఏడాది జాతర తేదీలను నిర్ణయించామని చెప్పారు. జాతర మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారని భక్తులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. తాను వరుసగా ఎనిమిదో ఏడాది సిరిమాను అధిరోహిస్తున్నట్టు చెప్పారు.

## బెయిల్‌పై ఉత్కంఠ

బెయిల్ ఇవ్వాలని, తాను మహిళగా, ప్రజా ప్రతినిధిగా బెయిల్ పొందేందుకు అర్హురాలిని అంటూ కవిత వాదిస్తున్నారు. ఇటీవల ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎంకు బెయిల్ ఇస్తూ, ఎక్కువ రోజులు ఓ వ్యక్తిని కేవలం ఆరోపణలతోనే జైల్లో ఉంచలేమని కామెంట్ చేయగా ఇప్పుడు ఇదే అంశాన్ని కవిత లాయర్లు ప్రస్తావిస్తున్నారు. ఎమ్మెల్సీ కవిత తరపున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్, మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీ వాదిస్తున్నారు. ఇప్పటికే కేటీఆర్ పలు దశలుగా ముకుల్ రోహత్గీతో చర్చలు జరిపారు. ఆ తర్వాతే సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయటంతో పాటు కింది కోర్టుల్లో ఉన్న ఇతర పిటీషన్లను ఉపసంహరించుకున్నారు. ఇక ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ కోసం ఎమ్మెల్సీ కవిత రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేయగా రెండు ఒకేసారి జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ బెంచ్ ముందు విచారణకు రానున్నాయి. గత విచారణలో ఇదే ధర్మాసనం మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ, పూర్తి స్థాయి వాదనలు విన్నాకే బెయిల్ పై నిర్ణయం తీసుకుంటుందని చెప్పిన నేపథ్యంలో మంగళవారం విచారణపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

## జోక్యం చేసుకోండి

మోడీ వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని న్యాయం చేయాలని లేఖ రాశారు. "మన దేశాధినేతగా ఈ ఆందోళనకరమైన పరిస్థితిని పరిష్కరించ టానికి మీ తక్షణ, వ్యక్తిగత జోక్యాన్ని మేము వేడుకుంటు న్నాము. ఇటువంటి క్రూరత్వ చర్యలు ఆరోగ్య సంరక్షణ, వైద్య నిపుణుల సేవ పునాదులను కదిలిస్తాయి. హింసను.. ముఖ్యంగా మహిళలు, బాలికలు, హింసను పరిష్కరిం చాల్సిన తక్షణ అవసరాన్ని ఎత్తి చూపుతాయి" అని పద్మ అవార్డు గ్రహీత డాక్టర్లు ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. పద్మ అవార్డు గ్రహీత డాక్టర్లలో రేడియాలజిస్ట్ డాక్టర్ హర్ష్ మహాజన్, ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా, ఐసీఎంఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరామ్ భార్గవ, న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎం.వి పద్మ శ్రీవాస్తవతో పాటు పలువురు ఉన్నారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులను రక్షించటానికి ప్రస్తుత చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను కఠినంగా వర్తింపజేయటం, లైంగిక హింసకు పాల్పడేవారికి కఠినమైన, కాలపరిమితితో కూడిన శిక్షలు, ఆస్పత్రులు, వైద్య సంస్థలలో మెరుగైన భద్రతా చర్యలు వంటి చర్యలను వారు సూచించారు. "వైద్యులు, వైద్య నిపుణులు, వైద్య సంస్థలపై హింసా నిరోధక బిల్లు, ఆరోగ్య సంరక్షణ కార్మికుల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని త్వరగా రూపొందించి, అమలు చేయాలని మేము కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాము. బిల్లు 2019 నుంచి సిద్ధంగా ఉన్నది. కానీ ఆమోదం ఇంకా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడలేదు. ఈ విషయంలో ఆర్డినెన్స్‌ను తక్షణమే తీసుకురావచ్చని మేము గట్టిగా నమ్ముతున్నాం. ఆరోగ్య సంరక్షణలో పని చేస్తున్న వారందరి కోసం బిల్లును త్వరగా ఆమోదించాలి. దేశంలోని వ్యవస్థలు నిర్భయంగా, బాధపడే రోగుల సేవలో పనిచేయగలవు" అని లేఖ వివరించింది. కాగా, ఇప్పటికే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అన్ని ఆస్పత్రుల భద్రతా ప్రోటోకాల్‌లను విమానా శ్రయాలలో అందించిన భద్రత స్థాయికి పెంచటంతో పాటు, హింస నుంచి ఆరోగ్య కార్యకర్తలను రక్షించటానికి కేంద్ర చట్టాన్ని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాసింది.

## ఆర్థిక సాయం, ఉద్యోగం

తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ ఒక్కొక్క కుటుంబానికి రూ.15 లక్షల ఆర్థిక సహాయం, ఉద్యోగాన్ని ప్రకటించడం జరిగిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రి కేయులతో మాట్లాడుతూ మూడు రోజుల క్రితం సాలూరు నియోజక వర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన మహేష్ (29), ఆర్తి (26) అనే ఉపాధ్యాయులు వాగు దాటుతూ దురదృష్టవశాత్తూ మృతి చెందడం జరిగిందన్నారు. నిన్న రాత్రి ఆర్తి పార్థివ దేహం, ఉదయం మహేష్ పార్థివ దేహం దొరికాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా పార్థివ దేహాలను విమానంతో తీసుకువెళ్లి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. కేంద్ర సాయంగా రూ.10 లక్షలు, రాష్ట్ర సాయంగా రూ.5 లక్షలు మొత్తం రూ.15 లక్షలను ఒక్కొక్క కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆయా కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగం కూడా ఇవ్వడంతో పాటు, అన్ని విదాలుగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు.

గుర్తింపులేని పాఠశాలలు, వసతి గృహాలు నడిపేవారిపై కఠిన చర్యలు

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని ప్రైవేటు వసతి గృహంలో ముగ్గురు చిన్నారులు కలుషిత ఆహారానికి మృతిచెందిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఆ ప్రైవేటు వసతి గృహంలో ఉన్న విద్యార్థులు అందరినీ దగ్గర్లోని ప్రభుత్వ వసతి గృహం చేర్పించి విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపులేని పాఠశాలలు, వసతి గృహాలు ఏమన్నా ఉంటే వెంటనే వాటిని గుర్తించి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. వారి ఆదేశాల మేరకు అన్నిజిల్లాల కలెక్టర్లను, ఐ.టి.డి.ఏ. పి.ఓ.లను, ఎం.ఆర్.ఓ.లను, ఎం.ఇ.ఓ.లను, డి.ఇ.ఓ.లను ఆదేశించడం జరిగిందని ఆమె తెలిపారు.

## గ్రామాల్లో మళ్ళీ అభివృద్ధి

ఏమి అవసరమో గుర్తిస్తాం...సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఒక ఇంటికి అవసరమైన విద్యుత్, గ్యాస్, టాయిలెట్, నీటి కుళాయి వంటి వాటిని అందించేందుకు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలన్నారు. అలాగే ఒక గ్రామానికి అవసరమైన వీధి లైట్లు, డ్రైనేజీ కాలువలు, సిమెంటు రోడ్లు, తాగునీటి సరఫరా, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాల వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. గ్రామం నుంచి సమీప ప్రాంతాల అనుసంధానం కోసం రోడ్లు, మార్కెట్ ప్లేస్ లు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. వీటిని కూడా కనీస అవసరాలుగా గుర్తించి అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ సమగ్రమైన ప్రణాళికతో రానున్నరోజుల్లో పనిచేయాలని సూచించారు. వచ్చే జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నామని....గ్రామాల అభివృద్ధికి ముందుకు వచ్చే వారితో కలిసి పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని సీఎం తెలిపారు. సచివాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ శాఖలపై సీఎం సమీక్ష చేశారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**రాబోయే 5 ఏళ్లలో 17,500 కి.మీ సీసీ రోడ్ల నిర్మాణం**

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'గత ప్రభుత్వం తీరుతో గ్రామాల్లో ఖర్చు చేయాల్సిన నిధులు దారి మళ్లాయి....దీని వల్ల కనీస స్థాయిలో కూడా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు. ప్రస్తుతం పంచాయతీ రాజ్ శాఖకు రావాల్సిన రూ.990 కోట్లను ఆర్థిక శాఖనుంచి విడుదల చేస్తున్నామన్నారు. ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీళ్లు అందించేందుకు కేంద్రం తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. జల్ జీవన్ మిషన్ పనుల్లో రాష్ట్రం 19వ స్థానానికి దిగజారిపోయిందంటే నాటి ప్రభుత్వ అలసత్వానికి ఉదాహరణ. జల్ జీవన్ మిషన్ కోసం రాష్ట్ర వాటా కింద ఆర్థిక శాఖ నుంచి రూ.500 కోట్లు వెంటనే విడుదల చేస్తాం. కేంద్రం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకుని ఇంటింటికీ తాగునీరు అందిస్తాం. అలాగే రాబోయే ఐదు సంవత్సరాల్లో 17,500 కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం, 10 వేల కి.మీ సీసీ డ్రైనేజీ కాలవల నిర్మాణం జరపాలి. ఈ పనుల పూర్తికి ఎంత సమయం పడుతుంది...ఏడాదికి ఎంతమేర పనులు చేయగలరు అనేది లక్ష్యంగా నిర్ధేశించుకుని వెళ్లాలి.' అని సీఎం సూచించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఎల్ఈడి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తే తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణ కూడా చేపట్టకుండా వదిలేసిన వైనాన్ని అధికారులు వివరించారు. ఇప్పుడు గ్రామాల్లో 60 శాతం లైట్లు మాత్రమే వెలుగుతున్నాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రూ.482 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందని..గత 5 ఏళ్లుగా ఆ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కొత్త లైట్లు ఏర్పాటు, నిర్వహణ మూలన పడిందని అధికారులు తెలిపారు. అయితే దశల వారీగా ఈ చెల్లింపులు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల భవనాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు. అలాగే గ్రామాల్లో చేపట్టే నరేగా పనులపై ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కొత్త వ్యవస్థలు వచ్చినా గ్రామ సర్పంచిని గౌరవించుకోవాల్సిన అసవరముందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ తీరువల్ల మూలనపడ్డ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాలను మళ్లీ ప్రారంభించాలని సీఎం చెప్పారు. నరేగా పనులపై చర్చించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలన్నిటినీ తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. 2014-19 మధ్య ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు వేసి పంపు సెట్లు బిగిస్తే...గత ప్రభుత్వం కేవలం 2,580 పంపు సెట్లు మాత్రమే ఇచ్చిందని అధికారులు వివరించారు. రానున్న రోజుల్లో 10 వేల కిలోమీటర్ల డ్రైన్ లు, 2,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేయాలి అని లక్ష్యం గా పెట్టుకున్నామని....అలాగే 5 లక్షల ఫామ్ పాండ్స్ తవ్వకాలు లక్ష్యంగా నిర్ధేశించుకున్నామని అధికారులు వివరించారు.

**ప్రజలను ప్రకృతికి చేరువ చేయండి**

'రాష్ట్రంలో అడవుల పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపుపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ తో కలుపుకుని రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ బెల్ట్ సాధించాలని సీఎం అన్నారు. నగర వనం కార్యక్రమం ద్వారా 175 నియోజకవర్గాల్లో, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపు చేపట్టాలని సీఎం తెలిపారు. పకృతితో ప్రజలు మమేకమయ్యే పరిస్థితి కల్పించాలని ఆయన అభిప్రాయడప్డారు. పచ్చదనం పెంచేతే ప్రజలు ఆ ప్రాంతాలకు వచ్చి సేదతీరుతారని....అలాంటి వాతావరణం కల్పించాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రాజెక్టులకు అనేక అవకాశాలున్నాయని....ఆ దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అడవుల్లో టూరిజం అభివృద్ధికి కార్యక్రమాలుచేపట్టాలని సీఎం సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. డిపోల్లో ఉన్న ఎర్రచందనం నిల్వలను పరిరక్షిచాలని సూచించారు. 6 నెలలకు ఒక్క సారి ఎర్రచందనం వేలం నిర్వహించాలని సీఎం సూచించారు. మడ అడవుల అభివృద్ధి, పరిరక్షణ కోసం రాజీ లేకుండా పనిచేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖలో గత కొద్ది రోజుల్లో తీసుకున్న పలు నిర్ణయాలను, సంస్కరణలను ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలో వివరించారు. గ్రామాల ముఖచిత్రం మార్చడంలో కీలకమైన పంచాయతీ రాజ్, రూరల్ డెవలెప్మెంట్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని....నేడు మళ్లీ నిధులు, కొత్త విధానాల ద్వారా గ్రామాల్లో సమూల మార్పులు తీసుకువస్తామని ముఖ్యమంత్రికి పవన్ కల్యాణ్ తెలిపారు.

## సన్నాహాలు!

నిర్మాణం చేపట్టి మరో పది వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఐటిలో ప్రస్తుతం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్ కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన్సస్ , స్కిల్ డెవెలప్మెంట్ లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విస్తరణకు కావాల్సిన కొన్ని అనుమతులు, గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాల్సిందిగా హెచ్ సిఎల్ ప్రతినిధులు మంత్రిని కోరారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... గత టిడిపి హయాంలో అనేక రాష్ట్రాలు పోటీపడగా, తాను స్వయంగా వెళ్లి హెచ్ సి ఎల్ ఛైర్ పర్సన్ శివ్ నాడార్ తో మాట్లాడి గన్నవరంలో క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించానని చెప్పారు. రికార్డు టైంలో అనుమతులు, భూ కేటాయింపులు చేసి, యుద్ధ ప్రాతిపదికన కార్యకలాపాలు ప్రారంభించేలా చేయడం తనకు మంచి అనుభూతి నిచ్చిందని అన్నారు. గన్నవరం వైపు వెళ్లిన ప్రతిసారీ యువతకు 4500 మందికి ఉద్యోగాలు కల్పించామన్న సంతృప్తి, సంతోషం కలిగేవని చెప్పారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ అసమర్థత కారణంగా సంస్థ కార్యకలాపాలు ముందుకు సాగలేదు. 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించాల్సిన సంస్థ కేవలం 4500 మంది వద్దనే ఆగిపోయింది. పూర్తి స్థాయి అనుమతులు, రాయితీలు ఇవ్వకుండా నిలిపివేసి ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది... అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. మీ కంపెనీ పూర్తి సామర్థ్యంతో కార్యకలాపాల విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తాం, ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన క్లియర్ చేస్తాం, గత ప్రభుత్వంలో పెండింగ్ పెట్టిన రాయితీలను విడతల వారీగా చెల్లిస్తాం. మరో 15,500 మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా మీరు పనిచేయండి, అందుకు అవసరమైన పూర్తి సహకారం మేము అందిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఐటిలో వస్తున్న అధునాతన మార్పులకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నందుకు హెచ్ సిఎల్ సంస్థ ప్రతినిధులను అభినందించారు.

## నాణ్యతా ప్రమాణాలు

పార్థసారథి మీడియాతో మాట్లాడారు. ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన కొన్ని ఏజెన్సీలు బేస్‌మెంట్ వరకు పనిచేసి పేమెంట్స్ తీసుకున్నాయని.. ఆ తర్వాత పని ఎగ్గొట్టినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదే విధంగా మరికొన్ని ఏజెన్సీలు నాణ్యత లేకుండా నిర్మాణాలు చేసినట్లు తెలిసిందన్నారు. ఫిర్యాదులపై త్వరలోనే విచారణ నివేదిక రానుందని.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. మెటీరియల్ దుర్వినియోగం చేసినా, పరిమితికి మించి మెటీరియల్ తీసుకున్నా, ఉద్దేశపూర్వకంగా లబ్ధిదారులకు నష్టం చేకూర్చినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 100 రోజుల కార్యాచరణ కింద లక్షా 25 వేల ఇళ్ల నిర్మాణాల పూర్తికి, అదే విధంగా 7 లక్షల ఇళ్లను రాబోయే ఏడాది కాలంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పీఎంఏవై-1 .0.. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతున్న నేపథ్యంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను ప్రోత్సహించి ఆలోగా నిర్మాణాల పూర్తికి అనువైన వాతావరణాన్ని ఏర్పరుస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే గడువు ముగిస్తే భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం చేజారుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు సహాయం అందించే విషయమై ముఖ్యమంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. 500లోపు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే మేస్త్రీల గ్రూపులకు ర్యాండమ్ తనిఖీలు చేసి చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పరంగా చాలా ఇబ్బందులు ఉన్నాయని.. కొన్ని స్థలాలు నివాసయోగ్యంగా లేవని, అదే విధంగా అక్కడికి వెళ్లేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని, మరికొన్ని నిర్మాణాలకు అనువుగా లేవని శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని.. ఈ విషయాలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్లింత్ పూర్తయ్యాక ఫిల్లింగ్ చేసేందుకు మట్టి కోసం ఇబ్బంది ఉన్నదృష్ట్యా ఫ్లైయాష్ ఫిల్లింగ్‌కు గృహ నిర్మాణ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇది పటిష్టంగా కూడా ఉంటుందని వివరించారు. 2014-19 మధ్యకాలంలో పూర్తయిన ఇళ్లకు చెల్లింపుల విషయంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని.. ఈ సమస్యను పరిష్కరించి నిర్మాణం పూర్తయిన ఇళ్లకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందం కలిగిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## రాజీవ్ జయంతి

నాయకులు మొదటగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. దేశ రాజకీయాల్లో రాజీవ్ గాంధీ తనదైన ముద్ర వేశారని, భారత ప్రధానమంత్రులలో అతి పిన్న వయసులో ప్రధాన మంత్రి అయిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. కంప్యూటర్లు, టెలి కమ్యూనికేషన్ వంటి రంగాలలో ఆయన అనేక ముఖ్య సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశంలో కంప్యూటరైజేషన్, టెలి కమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికారని, రాజీవ్ గాంధీ ని భారతదేశ సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారని అన్నారు. విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించి పొరుగు దేశాలతో మెరుగైన సంబంధాలకై కృషి చేసారని అన్నారు. ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.గురునాథం, కొలనుకొండ శివాజీ, గంగిశెట్టి ఉమాశంకర్, అన్సారీ, శ్రీమతి కుర్షిదా, నరహరశెట్టి నరసింహ రావు, పి.వై.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడే..

ఏమీ లేవు. రక్త నమూనాలను, శరీరంలోని ఇతర ద్రవాలను మరిన్ని విశ్లేషణల కోసం పంపారు' అని పోస్ట్‌మార్టం నివేదిక వివరించింది. కాగా కోల్‌కతా ఘటనను సుమోటోగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టనుంది.

**లై డిటెక్టర్ టెస్ట్‌కు హైకోర్టు అనుమతి :** జూనియర్ వైద్యురాలిపై లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన నిందితుడికి లై డిటెక్టర్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ విన్నపానికి కోల్‌కతా హైకోర్టు అనుమతినిచ్చింది. ఆగస్టు 9న ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీలో ఉన్న 31 ఏండ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్‌పై లైంగికదాడికి పాల్పడి హత్య చేశారు. హాస్పిటల్ సెమినార్ హాల్‌లో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. కాగా, ఆ హాస్పిటల్‌లో వాలంటీర్‌గా పని చేస్తున్న సంజరు రారును నిందితుడిగా అనుమానించి పోలీసులు అరెస్ట్ చేశారు. నేరం జరిగిన రోజు రాత్రి 11 గంటల సమయంలో మద్యం సేవించడానికి ఆస్పత్రి వెనుక ప్రదేశానికి అతడు వెళ్లాడు. అతను అక్కడ మద్యం సేవిస్తూ పోర్న్ చూసేవాడని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు అదే రోజు రాత్రి సంజరు రారు చాలాసార్లు ఆస్పత్రి ప్రాంగణంలోకి ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. నేరం చేసిన తర్వాత సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి, సంఘటనా స్థలంలోని రక్తం మరకలను కడిగేందుకు ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఉదయం 4:45 గంటలకు సెమినార్ గది నుంచి అతడు బయటకు వెళ్లినట్టు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిర్ధారించారు.

**ఆ డైరీలో ఏముంది..? :** లైంగికదాడి, హత్య ఘటనకు సంబంధించి తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తమ కుమార్తె డైరీలో ఓ పేజీ చిరిగి ఉందని బాధితురాలి తండ్రి చెబుతున్నారు. "మా అమ్మాయి బ్యాగులో ఎప్పుడూ పర్సనల్ డైరీ ఉంటుంది. దాన్ని మేం ఎప్పుడూ చదవలేదు. హాస్పిటల్ నుంచి వచ్చాక తను రోజూ మాతో అన్ని విషయాలు పంచుకుంటుంది. ఘటన తర్వాత తన డైరీని చూస్తే అందులో ఓ పేజీ కొంత చిరిగి ఉంది. దానికి సంబంధించిన ఫొటో నా వద్ద ఉంది" అని బాధితురాలి తండ్రి ఓ జాతీయ మీడియాకు వెల్లడించారు. అయితే, అందులో ఏముందనే విషయాన్ని బయటపెట్టేందుకు ఆయన నిరాకరించారు. ఆ విషయాలను బహిరంగంగా చర్చించొద్దని సీబీఐ తమకు సూచించినట్టు తెలిపారు.

**నాల్గో రోజూ సీబీఐ ఇంటరాగేషన్ :** వరుసగా నాల్గవ రోజైన సోమవారం కూడా సీబీఐ అధికారులు ఆర్‌జికార్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్‌ను ప్రశ్నించారు. శుక్ర, శనివారాల్లో అర్ధరాత్రి వరకు అనేక గంటల పాటు విచారణ సాగింది.

**సీబీఐ ప్రశ్నలివే :** ఈ హత్యను ఆత్మహత్య అని డిక్లేర్ చేయడానికి ఎందుకు అంత తొందరపడ్డారు ?, మీరు కూడా డాక్టరే కదా, సంఘటనా స్థలంలో సాక్ష్యాధారాలు సురక్షితంగా వుంచాలని మీకు తెలియదా? నేరమని తెలిసి కూడా అవన్నీ తారుమారు కావడానికి ఎలా అనుమతించారు? ఎవరి సలహా మీద కుటుంబానికి సమాచారం అందించారు, అందులో వాస్తవాలను ఎందుకు దాచిపెట్టారు?, కుటుంబానికి సమాచారం అందించేందుకు అంత ఆలస్యం ఎందుకైంది? కుమార్తె మృత దేహాన్ని చూపించడానికి ఎందుకు అంత ఆలస్యం జరిగింది ? ఆస్పత్రిలోభద్రతా ఏర్పాట్లు ఏమున్నాయి? సంఘటన జరిగిన వెంటనే మీరెందుకు రాజీనామా చేశారు? దానికి గల కారణాలేంటి? అంటూ పలు ప్రశ్నలను సీబీఐ అధికారులు వేశారు. అయితే సందీప్‌ఘోష్ వీటికి ఇంకా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాల్సి వుందని అధికారులు పేర్కొంటున్నారు.

**కొనసాగుతున్న నిరసనలు :** మరోవైపు బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితుడిని ఉరి తీయాలని, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు కొనసాగుతునే వున్నాయి. మైసూరులో మైసూరు మెడికల్ కాలేజీ, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కి చెందిన డాక్టర్లు, అండర్ గ్రాడ్యుయేట్లు అందరూ గాంధీ స్క్వేర్ వరకు ఆదివారం ప్రదర్శన నిర్వహించి, మానవహారం నిర్మించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది, సంస్థలను హింస నుండి కాపాడేందుకు తక్షణమే కేంద్ర రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో బీచ్ రోడ్‌లో ఆదివారం డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేబూనారు. డాక్టర్ గుర్తింపు వివరాలను సోషల్ మీడియాలో వెల్లడించడం, ముఖ్యమంత్రి మమతను బెదిరించారన్న ఆరోపణలపై కోల్‌కతాలో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. బికాం సెకండ్ ఇయర్ చదువుతున్న ఆ విద్యార్థి కీర్తి శర్మ, ముఖ్యమంత్రిని హత్య చేయాలంటూ పోస్టులు పెట్టాడు. పైగా బాధితురాలి ఫోటోను వివరాలను కూడా వెల్లడించాడని పోలీసులు చెప్పారు.

## చేనేత ఫ్యాషన్ షో

మంగళవారం చేనేత జౌళి శాఖ నిర్వహించిన ఫ్యాషన్ షో ఆహుతులకు కనువిందు చేసింది. సరికొత్త డిజైన్లతో రూపొందించిన సాంప్రదాయ చేనేత వస్త్రాలతో ప్రదర్శనలో అడుగులు వేసిన ముద్దుగుమ్మలు ఆహా అనిపించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన చీరాల ,ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి ఇలా ఒకటా రెండా వందలాది డిజైన్లతో ప్రత్యేకించి యువతను ఆకర్షించే విధంగా రూపుదిద్దిన చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో కేక పుట్టించింది. దేశంలోని విభిన్న రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలను ఫ్యాషన్ షో ద్వారా ప్రదర్శింప చేసారు. ఫలితంగా చేనేత వస్త్రాలను నేటి యువతీయువకులు చేరువ చేసే క్రమంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. మోడల్స్ తో పాటు చేనేత వస్త్రాలను అమితంగా ఇష్టపడే యువతులు సైతం స్వచ్ఛంధంగా ర్యాంప్ వాక్ లో పాల్గొనటం విశేషం. చేనేత వస్త్రాలంటే వయోజనులకే అన్న నానుడికి ముగింపు పలుకుతూ వేదికపై పడతుల నడక సాగింది. చేనేత ప్రేమికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నూతన డిజైన్ల వస్త్ర శ్రేణి ఫలితంగా యువతుల అందం రెట్టింపు అయ్యిందంటే ఎటువంటి ఆశ్చర్యం లేదు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జి.పద్మజా రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఈ ప్రదర్శన నగర వాసుల నుండి మునుపెన్నడూ చూడని ఆదరణను చూరగొంటుందన్నారు. దాదాపు రూ. 2 కోట్ల విలువైన చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారన్నారు. చేనేత వస్త్రాలు అందంతో పాటు హుందాతనాన్ని ఇస్తాయని, ఆరోగ్యపరంగాను, పర్యావరణ పరంగాను ఎంతో అనుకూలమైనవన్నారు.

# ఎడిటర్ వాయిస్

## ఇదీ ఇ.సి తీరు!

గతంలో కూడా గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా హిమాచల్‌కు ముందుగా ప్రకటించి ఎప్పటికో గుజరాత్‌కు షెడ్యూల్ ఇచ్చారు. అప్పుడు ఇ.సి పక్షపాత వైఖరిపై విమర్శలు వెల్లువెత్తాయి. సందేహించినట్లు గానే ప్రధాని మోడీ అధికారికంగా గుజరాత్‌లో పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలతోపాటు ప్రత్యర్థి పార్టీల నేతలను బిజెపిలో చేర్చుకొనే వరకు అమాంబాపతు 'రాజకీయ' పనులను చక్కబెట్టారు. అలాగే మహారాష్ట్రలో సైతం ఏదో జిమ్మిక్కు చేయాలన్న ఉద్దేశం బిజెపికి ఉందన్న భావన మరాఠా ప్రజల్లో బలంగా ఉంది. మహారాష్ట్రను బిజెపి ప్రధానంగా చూస్తుంది. అక్కడ అధికారం కోసం గత ఐదేళ్లల్లో ఆ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిందో దేశం చూసింది. పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిని, ఉద్ధవ్ ధాకరే సారథ్యంలోని శివసేనను నిట్టనిలువునా చీల్చి పడేసి, ప్రభుత్వాన్ని పడగొట్టి, తాను వెనుకుండి చీలిక గ్రూపులతో సంకీర్ణ సర్కారును ప్రతిష్టించింది. బిజెపి అప్రజాస్వామిక చర్యలకు లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. 42 లోక్‌సభ సీట్లు ఉన్న ఎన్‌డిఎ బలాన్ని 17కు తగ్గించి విపక్ష కూటమి బలాన్ని 9 నుంచి 30 స్థానాలకు పెంచారు. లోక్‌సభ ఎన్నికల్లో వెల్లడైన తీవ్ర ప్రజా వ్యతిరేకతను అసెంబ్లీ ఎన్నికల్లో తగ్గించేందుకు తగిన సమయం కోసం మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్‌ను దూరం జరపాలని ఇ.సి కి బిజెపి, మోడీ సర్కారు కన్నుగీటిందని తెలుస్తుంది. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి పదేళ్ల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. 2014 నవంబర్-డిసెంబర్ తర్వాత ఇప్పుడే. అప్పుడు పిడిపి నేత ముఫ్తి మహ్మద్ సయూద్ సిఎంగా పిడిపి-బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. 2016 జనవరి 7న సయూద్ మరణంతో కొన్ని రోజులు గవర్నర్ పాలన నడిచింది. అనంతరం మెహబూబా ముఫ్తి సిఎంగా సంకీర్ణ ప్రభుత్వం కొనసాగింది. 2018 జూన్‌లో బిజెపి మెహబూబా సర్కారుకు మద్దతు ఉపసంహరించడంతో సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. కొన్ని పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చినా నాటి గవర్నర్ అసెంబ్లీని రద్దు చేశారు. 2018 డిసెంబర్ 20 నుంచి రాష్ట్రపతి పాలన విధించారు. 2019లో రెండవ సారి కేంద్రంలో బిజెపి రాగానే జమ్మూ కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే రాజ్యాంగంలోని 370 ఆర్టికల్‌ను రద్దు చేసి జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత రాష్ట్రం, లడాఖ్‌లుగా విభజించారు. 2019, 2024 లోక్‌సభ ఎన్నికలు ఆ రాష్ట్రంలో నిర్వహించిన ఇ.సి, అసెంబ్లీ ఎన్నికలకు మాత్రం భద్రత పేరిట సాకులు చెప్పడం వెనుక కేంద్ర బిజెపి డైరెక్షన్ తప్పక ఉంటుంది. నియోజకవర్గాల పునర్విభజనలో బిజెపికి పట్టు ఉన్న జమ్మూ డివిజన్‌లో 7 అసెంబ్లీ స్థానాలు పెరగడం, ఆ పార్టీకి పట్టులేని కాశ్మీర్ లోయలో ఒక స్థానమే పెరగడం వెనుక కుట్ర జరిగిందన్న ఆరోపణలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 114 స్థానాలుండగా 24 పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోనివి. హర్యానాలో ముఖ్యమంత్రుల మార్పు, జడలు విప్పిన అవినీతి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని దెబ్బతీశాయి. గతంలో పదింటికి పది లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న బిజెపి 2024లో ఐదింటిని కోల్పోయింది. హర్యానా భయం ఆ పార్టీకి పట్టుకుంది. ఇసిల నియామకం, ఎలక్టోరల్ బాండ్లు, ఇవిఎంలలో ఓట్ల తేడా, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పట్ల ఇసి వ్యవహరించిన ఉదాసీన వైఖరి వలన స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఇ.సి పట్ల ప్రజల్లో క్రమంగా అవిశ్వాసం గూడుకట్టుకుంటోంది. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదం. ప్రస్తుత పరిణామాలు మరోసారి ఎన్నికల సంస్కరణల డిమాండ్‌ను ముందుకు తెస్తున్నాయి.




ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## 'ఓం' ఒక అద్భుత ఔషధం



'ఓం' హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యం ఉన్న శబ్దం. హిందూ మతానికి సంబంధించిన ఏ పుస్తకమైనా, ఏ మంత్రమైనా ఈ శబ్దంతోనే ప్రారంభమై ముగుస్తుంది. ధ్యానం చేసుకునేటప్పుడు ఓం పఠించడం వల్ల మెదడులోని నాడులు ఉత్తేజితమరాయీ నూతనోత్సాహం కలుగు తుందని చాలా మంది నమ్మకం. ఆ నమ్మ కం నిజమేనని శాస్త్రవేత్తలు కూడా తేల్చారు. లక్నోలోని సంజయ్ గాంధీ పోస్ట్‌గ్రాడ్యు యేట్ ఇనిస్టిట్యూట్ మెడికల్ విభాగానికి చెందిన ముగ్గురు శాస్త్రవేత్తలు ఓం పఠించడం వల్ల మెదడులోని నాడీవ్యవస్థ ఎటువంటి ప్రభావానికి లోనవుతుందనే అంశంపై అధ్యయనం చేశారు. అందులో భాగంగానే ఓం పలికినప్పుడు మెదడులో కలిగే మార్పులకు సంబంధించిన ఎమ్ ఆర్ఐ, మెదడుకు సంబంధించిన ఇతర చిత్రాలను తీసుకున్నారు. తరువాత వేరే శబ్దాలు పలికినప్పుడు మెదడు స్పందనలకు సంబంధించిన చిత్రాలతో పోల్చి చూశారు. ఇతర శబ్దాలు పలికినప్పుడు కన్నా, ఓం శబ్దం పలికినప్పుడు మెదడులోని నాడీ వ్యవస్థ ఎక్కువగా ఉత్తేజితమయిందని కను గొన్నారు. ఓం పలకడంవల్ల మెదడు లోని కార్టెక్స్ ముందుభాగం ఉత్తేజితమవుతుందని మరొక అధ్యయనంలో తేలింది. ఈ అధ్య యనం కోసం 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సున్న వారిని ఎంచుకున్నారు. వారికి 216 సెకండ్ల వ్యవధిలో మూడు రకాల శబ్దాలను వినిపించారు. ఒక్కో శబ్దం విన్న తరువాత వారి మెదడును స్కాన్ చేశారు. ఓం పఠించడం వల్ల మెదడులో భావనియంత్రణ వ్యవస్థపై ప్రభావం పడిందని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. కానీ, ఓం శబ్దాన్ని పఠించడంవల్ల ఆఫ్రికాలోని అటవీజాతివారి మెదడుపై ఎటువంటి ప్రభావంలేదని కూడా తేలింది. దీనిబట్టి ఎవరైతే ఈ విషయాన్ని నమ్మడంలేదో వారిపై ఎటువంటి ప్రభావం ఉండడం లేదనీ, వయస్సును బట్టి, మతాన్ని బట్టి, లింగాన్ని బట్టి, అర్థంచేసుకునే దృక్పథాన్ని బట్టి ప్రభావముం టుందని అలహాబాద్‌లోని సెంటర్ ఆఫ్ బిహేవి యరల్, కాగ్నిటివ్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ నారాయణ్ తెలి పారు. ఓం శబ్దం వల్ల నాడీవ్యవస్థలో, మాన సికపరమైన, రసాయనికంగా ఎటువంటి మార్పులు కలిగాయో తెలుసుకోవడం ద్వారా మానసిక రోగాలను నయం చేయ వచ్చని శాస్త్రవేత్తల అభిప్రాయం.

## శాస్త్రీయ ఆలోచన నేటి అవసరం




శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైంటిఫిక్ టెంపర్ (శాస్త్రీయ దృక్పథం)పై ప్రజల్లో అవగాహన కల్పించాలి. భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మొదటిసారిగా సైంటిఫిక్ టెంపర్ అనే పదాన్ని "ద డిస్కవరీ ఆఫ్ ఇండియాలో" ప్రస్తావించారు. హేతువాది, రచయిత డాఎంనరేంద్ర దభోల్కర్ మూఢనమ్మకాలు, చేతబడి పద్ధతులను నిర్మూలించడానికి సైంటిఫిక్ టెంపర్‌ను ప్రచారం చేయడానికి గొప్ప కృషి చేశారు. మంత్రాల ద్వారా వ్యాధులు నిర్మూలిస్తామని చెప్పుకునే స్వామీజీలకు, తాంత్రికులకు వ్యతిరేకంగా ప్రచారం చేయడమే కాకుండా "మూఢనమ్మకాలు, చేతబడి వ్యతిరేక ఆర్డినెన్స్"ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. మతం అజ్ఞానాన్ని ప్రచారం చేస్తే సైన్స్ విజ్ఞానాన్ని ప్రచారం చేస్తుంది. ఈ రెండూ ఒకదానికొకటి పూర్తిగా వ్యతిరేకం. సైన్సును ప్రచారం చేస్తున్నాడని నరేంద్ర దభోల్కర్‌ను 2013 ఆగస్టు 20న సనాతన్ అనే సంస్థ ఆయనను హత్య చేసింది. ఆయన హత్యకు గురయిన రోజును "నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే"గా పాటించాలని "ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్" పిలుపునిచ్చింది. ఇప్పటికే మన దేశంలో అనేక మూఢనమ్మకాలు పాటిస్తున్నవారు అధిక సంఖ్యలో ఉన్నారు. బోలే బాబా పాద 'ధూళి' (స్థానిక పరిభాషలో రాజ్) సేకరించి, దానిని వంటికి రాసుకుంటే శరీరంలో ఉన్న రోగాలన్నీ నయం అవుతాయని ప్రజలను నమ్మించారు. అలా ఆ ధూళిని సేకరించడానికి వెళ్లి 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక కుటుంబంలో ఏదైనా కష్టం వస్తే ఎవరైనా చనిపోతే దానికి కారణం ఇంటి నిర్మాణం వాస్తు ప్రకారం జరగలేదని ఎవరో చెప్తే ఎందుకు? ఏమిటి? అని ఆలోచించకుండా లక్షలు పెట్టి కట్టుకున్న ఇంటిని కూల్చి కొత్త ఇల్లు కడుతున్నారు. అంతెందుకు? గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి కూడా వాస్తు బాగోలేదని నూతన సెక్రటేరియట్ భవనాన్ని ఏర్పాటు చేశారు. చేతి రేఖలను బట్టి భవిష్యత్తు చెప్తామంటారు. అసలు చేతులే లేనివాళ్ళు ఎందరో ఉన్నారు. వారికి అసలు భవిష్యత్తు ఉండదా! నికోలాస్ జేమ్స్ విజిసిక్ లాంటి వాళ్ళు ఎందరో చేతులు లేనప్పటికీ గొప్ప గొప్ప విజయాలు సాధించారు. కాబట్టి చేతి రేఖలు భవిష్యత్తును తెలపవు. మానసికంగా అనారోగ్యానికి గురైన వారు వింతగా ప్రవర్తిస్తుంటారు. వీరికి చేతబడి జరిగిందంటూ, దెయ్యం పట్టిందంటూ నిర్ణయించేసి వారిని కట్టి పడేయడం, చిత్రహింసలకు గురి చేయడం చూస్తున్నాం. మానసికంగా స్థిరంగా లేని వారిని మరింతగా మానసికంగా, శారీరకంగా హింసించి పిచ్చివారిని చేస్తుంటారు. జ్వరం వస్తే చర్చి ఫాదర్ దగ్గరకు వెళ్తారు. ఆయన కొంచెం రొట్టె, జూస్ ఇచ్చి ప్రార్థన చేసి 'తగ్గిపోతుందిలే' అంటే నమ్మేస్తారు. కాని అదే ఫాదర్‌కి జ్వరం వస్తే హాస్పిటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకుంటారు. బలిస్తే స్వర్గానికి వెళ్తామని, ఐశ్వర్యం కలుగుతుందనే మూఢనమ్మకంతో నరబలులు ఇస్తుంటారు. ఆర్థిక శ్రేయస్సు కలుగుతుందని నరబలి ఇవ్వాలని మాంత్రికుడు చెప్తే మంత్ర విద్యలో భాగంగా ఇద్దరు మహిళలను కిడ్నాప్ చేసి తలలు నరికి గుంతలో పూడ్చి పెట్టారొక చోట. ఇంకొక దగ్గర స్వర్గానికి వెళ్తారంటే కన్న బిడ్డలనే చంపుకున్న మూరు?లున్నారు ఈ దేశంలో. ఫ్యాన్సీ నెంబర్ ఉంటే లక్ష్మీదేవి ప్రాప్తిస్తుందంటూ లక్షలు పెట్టి ఫ్యాన్సీ మొబైల్ నెంబర్లు కొనుక్కునే తంతు ఇప్పుడు నడుస్తున్నది. మొబైల్ నెంబర్లే కాదు. వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్ కోసం వేలకు వేలు ఖర్చు పెడుతున్నారు. ఇలా ఒకటి కాదు. చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ సబ్ సెక్షన్ 11 ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. కానీ ఇది ఆచరణలో అమలు కావడం లేదు. సాధారణ ప్రజలే కాదు. శాస్త్రవేత్తలు, ప్రభుత్వం కూడా ఈ భావనలను విస్మరిస్తున్నది. శాస్త్ర, సాంకేతికతను ఉపయోగించి శాస్త్రవేత్తలు రాకెట్లను తయారు చేస్తున్నారు. కాని ముందుగా దేవాలయంలో పూజలు చేసిన అనంతరం దీన్ని ప్రయోగిస్తున్నారు. ప్రయోగం సక్సెస్ అయితే వీరి ఖాతాలో వేసుకుంటున్నారు. ఫెయిల్ అయితే దేవుడి ఖాతాలో వేసేస్తున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత శాస్త్రీయ భావాలకు బదులు అశాస్త్రీయ భావాలను ఎక్కువగా విస్తరింప చేస్తున్నది. సాక్షాత్తు ప్రధానమంత్రి నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌లో మాట్లాడుతూ కౌరవులు కుండలో పుట్టారని, అదే టెస్ట్ ట్యూబ్ బేబీ అని చెప్పారు. విమానాన్ని రైట్ సోదరులు కనిపెట్టక ముందే పుష్పక విమానం ఉండేదని అందులో ఎంతమంది ఎక్కినా ఇంకొకరికి చోటు ఉంటుందని అన్నారు. ఉంటే ఆ విమానం ఏమైనట్టు? ఎక్కడికి ఎగిరిపోయినట్టు? శివుడు వినాయకునికి ఏనుగు తల పెట్టాడని, అదే ప్లాస్టిక్ సర్జరీ అని ప్రస్తావించారు.

# వెలుగొండ ప్రాజెక్టు భూసేకరణలో భారీఅవినీతి !

తీర్పు వాయిస్

**ఒంగోలు, విశ్వంవాయిస్ :** వెలుగొండ ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి ప్రభుత్వ భూములు మునిగిపోయినటువంటి పలు ప్రభుత్వ భూములకు సంబంధించి సర్వే నెం.629 ,133 ,131 /1 ,112 /1,343 ,604 ,630 ,272 ,277 /1 ,401/1 ,447 ,481 ,494 ,499 ,529 ,608 ,609/1 ,609/2 , 614/1,614/2,112 మొత్తం విస్తీర్ణం 150 ఎకరాలు దేవదాయ శాఖ భూమిగా పెద్దరవీడు మండలం , గుండంచర్ల గ్రామ రెవెన్యూ ఇలాకాలో రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉన్నది . రెవిన్యూ అధికారులతో చేతులు కలిపి .పెద్దరవీడు మండలం రాజకీయ నాయకుడు తమ పలుకుబడిని ఉపయోగించి వెలుగొండ ప్రాజెక్టు భూ సేకరణ ద్వారా ఒక్కొక్క ఎకరానికి రూ. రెండు లక్షల చొప్పున తమకు అనుకూలమైన లబ్ధిదారుల పేర్లతో ప్రభుత్వ సొమ్మును స్వాహా చేసినాడు . ప్రభుత్వం నిబంధన ప్రకారం దేవదాయ శాఖ భూములకు నష్టపరిహారం చెల్లించరు . కానీ ఆఖద్దర్ చొక్కా కి తలవంచి మండల రెవెన్యూ , వెలుగొండ ప్రాజెక్ట్ అధికారులు ప్రభుత్వ సొమ్ము చేయడానికి సహకరించినారు . ఆ మండల నాయకుడు అవినీతి మూడు పూలు ఆరుకాయలుగా విరజిల్లునది . సాంకేతిక కాలం శర వేగంగా దూసుకుపోతున్న క్రమంలో అమాయకత్వంతో పాటు సులువుగా సంపాదన గ్రామాలలో సైతం ప్రభుత్వం అందించే పథకాలను కూడా ప్రజల్లో పలుకుబడి , పెట్టుబడికి డబ్బులు కూడా తన వద్ద నిలువు చేసుకొని మార్గాన్ని ఎంచుకున్నాడు . ఆ మండల నాయకుడుకు నమ్మిన బంటుగా ఉంటున్న భాస్కర్ అనే వ్యక్తి మండల తహసిల్దార్ సంతకాలు ఫోర్జరీ చేసి కొంతమంది రైతుల పేర్లు మీద భూములు సాగు చేస్తున్నట్లు, దస్త్రాలు తయారుచేసి భూ సేకరణ పథకం కింద కోట్లరూపాయలప్రభుత్వధనాన్ని,స్వాహాచేసినాడని విమర్శలు ఉన్నాయి . మార్కాపురం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయ అధికారికి ఫిర్యాదు చేసిన ఎలాంటి విచారణ చేపట్టకుండా, కాలయాపన చేస్తూ కాలం కరిగిపోయేలా .. కన్నీళ్లు ఇంకిపోయేలా చేసిన ఘనత కూడా రెవిన్యూ సిబ్బందికేదక్కినది . పెద్దారవీడు మండలం నాయకుడు పేరుచెబితే క్షణాల్లో పని పూర్తి అవ్వాల్సిందే . లేనిపక్షంలో బదిలీవేటు తప్పదు. గుండంచర్ల గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెం . 400 లో 100 ఎకరాల ప్రభుత్వం భూమిని కూడా స్వాహా చేసి భూసేకరణ కింద ప్రభుత్వ ధనాన్ని స్వాహా చేసినాడు అని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు . ప్రభుత్వ ధనాన్ని , రైతుల పేర్లతో కోట్ల రూపాయలు కొల్లగొట్టినమండల నాయకుడు పై వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది కపటప్రేమనుచూపిస్తున్నారు. మా వాటాలు మాకు







అందినాయి . మేము విచారణ చేపట్టం , చర్యలు తీసుకోము. అక్షరాస్యత లేని రైతుల మీద ఫిర్యాదు చేస్తే అధికారులు కన్నెర చేస్తారు . ఇక సమాజంలో అనేక తరహాలో అమాయక ప్రజలను మోసం చేసే పద్ధతులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విషయాలు లేకపోలేదు . డబ్బు సులువుగా సంపాదన అనేక అడ్డదారులను సృష్టిస్తూ నేర చరిత్రలోకి మండలంలో మొట్టమొదటి వ్యక్తిగా ప్రజల మనసుల్లో ఉండిపోయినాడు. వెలుగొండ ప్రాజెక్టు ప్రాంతం దట్టమైన అడవి ప్రశాంతంగా జీవించే పల్లెలో ఉన్న దాంట్లో సర్దుకొని సంతోషకర జీతాన్ని గడుపుతున్నటువంటి ఆ పల్లె ప్రజలకు పలు ప్రభుత్వ పథకాలు కూడా వారి జీవితంలో వెలుతురు నింపడం జరుగుతుంది. కానీ మోసం కుట్రతో లాభపడాలనుకున్న వారి తెలివితేటలు కూడా వెచ్చగా తప్పడం లేదు. వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలను నమ్మించి మోసం చేసిన ఘనత కూడా ఆ మండల నాయకుడికి దక్కినది. ఆ నాయకుడు పేరు చెబితే ప్రజల్లో వణుకు పుడుతుంది . బెదిరింపులు చేస్తాడు . పత్రికల్లో ప్రచురిస్తే ఏమవుతుంది. జిల్లా అధికారులు కూడా నా కను సైగలులో నడుస్తారు . వెలుగొండ భూసేకరణ ప్రాజెక్టు లో అవినీతి జరిగినది అంటే స్పెషల్ కలెక్టర్ భూ సేకరణ వెలుగొండ ప్రాజెక్టు ఒంగోలు కార్యాలయంలో పనిచేసే డిప్యూటీ తహసిల్దార్ కీలక పాత్ర ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం . అధికారికి తెలియకుండా ఒక్క దస్త్రం మంజూరు కాదు . మండల పరిధిలో కొండ ప్రాంతాలను కూడా ప్రభుత్వ భూమి రైతులు సాగు చేసుకుంటున్నారు . భూసేకరణ పరిధిలో అర్హులుగా ఉన్నారని చెప్పి మార్కాపురం పట్టణంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకుల నందు అకౌంట్లు ఓపెన్ చేయించి వాళ్ల పేరు మీద వచ్చే ప్రభుత్వ సొమ్మును కూడా స్వాహా చేసినాడు . వెలుగొండ ప్రాజెక్ట్ అధికారులు మాత్రం మాకు ఏమీ తెలియదు . ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతాములని అంటున్నారు . వెలుగొండ ప్రాజెక్టు భూ సేకరణ క్రింద పెద్దారవీడు మండలంపరిధిలో భూమి విస్తీర్ణం ఎంత ? ఎంతమంది రైతులు నష్టపరిహారం పొందినారు .? ప్రభుత్వ భూమి ఎంత ? పట్టా భూమి ఎంత ? ఒక్కొక్క రైతుకు ఎంత నష్ట పరిహారం చెల్లించినారు ? దస్త్రాలు పరిశీలించినట్లయితే ఆ మండల నాయకుడు అవినీతి ఎంతో చేశాడు. ఎంతమంది రైతుల పేర్లు నుండి స్వాహా చేశాడని వెలుగులోకి వస్తాయి. అధికారుల నిర్లక్ష్యం వలన పునరావస నిర్వాసితులకు అన్యాయం జరిగినది. అనర్హులకు న్యాయం జరిగినది. జిల్లానిఘా విభాగం, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ స్పందిస్తే పెద్దారవీడు మండలంలో భూ సేకరణ జరిగిన ప్రక్రియలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి . వెలుగొండ ప్రాజెక్ట్ అవినీతి మీద జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించా లని కోరుతున్నారు . . విచారణ అధికారులు మండలం రాజకీయ నాయకుడితో కుమ్మక్కై సక్రముగా విచారణ చేపడతారా ? నివేదికను బుట్ట దాఖలు చేస్తారా ? జిల్లా కలెక్టర్ కు నకిలీ నివేదికలు అందజేస్తారా ? అని మండల ప్రజలు అంటున్నారు. దేవదాయశాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్న ఫిర్యాదులు చేస్తున్న నిమ్మకు నీరు ఎక్కినట్టు వ్యవహారిస్తున్నారు అధికారులు అని మండల ప్రజలు , ముంపు గ్రామ నిర్వాసితులు అంటున్నారు . మండలం పరిధిలో దేవదాయ శాఖకు సంబంధించిన భూమి ఎంత విస్తీర్ణం ఉన్నది . ఎవరెవరు రైతులు సాగు చేసుకుంటున్నారు పూర్తి వివరాలు దేవదాయ శాఖ అధికారులు కూడా తెలియదంట . ఇప్పటికైనా వెలుగొండ ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియలో ఎంత అవినీతి జరిగినది నిగ్గు తేల్చాలంటే ప్రత్యేక ఒక బృందాన్ని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశాలు జారీ చేస్తే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది .

హెల్త్ వాయిస్

# వైద్యసేవ... వృత్తికి మాయని మచ్చ...?

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం... డాక్టర్ లైంగిక వేధింపులు...? మహిళా ఉద్యోగులకు రక్షణపది ...!**



**ఒంగోలు, విశ్వం వాయిస్ :**

ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. మాతృమూర్తితో సమానంగా గౌరవించే సంస్కృతికి పెట్టింది పేరైన భరతగడ్డపై నేడు మహిళలకు భద్రత కరువయ్యింది. మహిళలను దైవంగా కొలిచే దేశంలో వారిపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు, హింస నిత్యకృత్యమయ్యాయి. పోలీసులున్నారు. చట్టాలున్నాయి. కానీ నేరాలు జరుగుతూనే ఉన్నాయి. అర్ధరాత్రి స్త్రీలు స్వేచ్ఛగా సంచరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని మహాత్మాగాంధీ ఉద్ఘాటించారు. మహాత్ముడు అర్ధరాత్రి అన్నాడు. కానీ పట్టపగలే తిరగలేని పరిస్థితి దాపురించింది. ఇంటి నుంచి వెళ్ళిన అమ్మాయి / మహిళ క్షేమంగా తిరిగొస్తుందన్న నమ్మకం లేదు. దారిలో ఎక్కడ ఏ అపాయం పొంచి ఉందో ఊహించలేని పరిస్థితి. నిర్భయ చట్టం వచ్చిన తర్వాత సైతం అత్యాచార ఘటనలు లేకుండా ఒక్క రోజైనా గడవటం లేదు. గృహ హింస చట్టం , వరకట్న నిషేధ చట్టం, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నిషేధ చట్టం.. ఇలా మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చాయి. కానీ మహిళల భద్రతకు మాత్రం హామీ లభించట్లేదు. దేశంలో రోజు రోజుకూ మహిళలపై పెరిగిపోతున్న అకృత్యాలు, అత్యాచారాలు, నిర్భయ లాంటి ఘటనలు, కొత్త చట్టాల నేపథ్యంలో భారత దేశంలో మహిళల భద్రతపై రక్షణ కరువైంది

**మహిళ ఉద్యోగులపై లైంగిక వేధింపులు ....?**

సమాజంలో ఆరోగ్యభివృద్ధికి స్త్రీ ఆరోగ్య కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రాథమిక పాత్ర వహిస్తుంది. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో సత్సంబంధాలు కలిగి సమయానికి ప్రాథమిక ఆరోగ్య వైద్యము సలహా సూచనలు అందిస్తుంది. అవసరమైన ప్పుడు మెరుగైన సేవలు కొరకు ఉన్నత వైద్య సదుపాయాలకు రిఫర్ చేస్తుంది. ఆరోగ్య కార్యకర్త ఉప కేంద్రం క్షేత్రస్థాయిలో మాత శిశు ఆరోగ్య సేవలందించి మరి ఆరోగ్యాన్ని కాపాడటం ముఖ్యమైన పాత్ర పోషిస్తూ జనన, మరణాలను, తగ్గించుట కొరకు తన వంతు కృషి చేస్తుంది. ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న విధి విధానాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన సదస్సులు ద్వారా తెలియపరుస్తూ వైద్య సేవ చేస్తున్న ఏ.ఎన్.ఎం. లను వైద్యసేవకే మాయని మచ్చగా అవమానపరుస్తున్న పుల్లల చెరువు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ నాగార్జున గౌడ్ మీద ఫిర్యాదులు చేసి నారు. పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 12 ప్రాథమిక హెల్త్ క్లినిక్ ఆరోగ్య కేంద్రాలు కలవు. పుల్లలచెరువుమండలం బాగా వెనుకబడిన ప్రాంతం ఎక్కువగా షెడ్యూల్ తెగల కుటుంబాలు నివసిస్తుంటారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు రోగుల రక్షణ వారి ఆరోగ్యం సురక్షితంగా ఉండుటకు వివిధ సలహాలు, సూచనలుసలహాలుతెలియపరుస్తారు. పుల్లలచెరువు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాగార్జున గౌడ్ కిందిస్థాయి సిబ్బందిని వేధింపులకు గురి చేస్తూ, అవమాన పరుస్తున్నారని గతంలో ఫిర్యాదులు చేసినారు. అయినప్పటికీ జిల్లా వైద్య శాఖ అధికారులు విచారణ నామాత్రంగా చేస్తూ చేతులుదులుపుకుంటున్నారు. వైద్యుడు అంటేనే దేవుడుతో సమానంగా చూస్తుంటారు రోగులు. వైద్య సేవ చేసేడాక్టర్లకు ప్రజలతోసంబంధాలుకలిగి ఉంటారు. డాక్టర్ నాగార్జునగౌడ్ మాత్రం రాజకీయ రంగుపులుముకుంటూ వివాదాలకు కేంద్ర బిందువుగా ఉంటాడు. పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యకలాపాల ప్రణాళిక, సబ్ యూనిట్ లక్ష్యాలు, సేవల ఆధారిత ప్రణాళిక తయారుచేసుకుని కిందిస్థాయి సిబ్బంది సూచనలు సలహాలు ఇవ్వాలి. అలాంటివి ఏమీ చేయకుండా తమ సమయం ప్రకారం విధులను నిర్వర్తిం చుకుంటూ కిందిస్థాయి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వ ర్తించడం లేదని. మహిళా ఉద్యోగులని కూడా ఆలోచన లేకుండ, అవమానం పరుస్తూ , అసభ్యకరంగాప్రవర్తిస్తూ, వేధిం పులకు గురి చేస్తున్నాడు. డాక్టర్ నాగార్జున గౌడ్ విధులు ఎక్కడ నిర్వర్తిస్తే అక్కడ కిందిస్థాయి వేధింపులకు గురి చేస్తున్నారు అని ఫిర్యా దులు కూడా చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నేను చెప్పినట్లే చేస్తారు. మీ ఫిర్యాదులు నన్ను ఏమి చేయలేవు. నాకు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రముఖ పేరు పొందిన అధికార పార్టీ అధినేత, వైద్య సేవలో పశ్చిమ ప్రాంతంలో బాగా పేరు పొందిన డాక్టర్ అండదండలు ఉన్నాయి కాబట్టి నన్ను ఎవరు ఏమి చేయలేరు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ యూనిట్ లక్ష్యాలు పూర్తి చేయటంలోను పూర్తిగా విఫలమైనాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వివిధ చికిత్సలు, వైద్యసేవలు రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడిన ప్రత్యేక ఆరోగ్య శిబిరంల నిర్వహణ అంశం రికార్డులో నమోదు చేస్తాడు తప్ప ఎక్కడ అమలు చేయడు. పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ నాగార్జున గౌడ్ మీద ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ కి తెలియపరచగా విచారణకు ఆదేశాలు జారీ చేశారు. విచారణ ప్రక్రియ కూడా డాక్టర్ నాగార్జున గౌడ్ అనుకూలంగా నివేదికను తయారు చేస్తాము. మేము మీకు అండగా ఉంటాం. మేము విచారణకు వస్తే మంచిగా చూసుకో అని చెప్పినట్లు జిల్లా వైద్య శాఖ అధికారులు చెప్పిన మాటలు ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తున్న ఓ చిరుద్యోగి తో చెప్పినట్లు సమాచారం . ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఎస్సీ ఎస్టీ మహిళా ఉద్యోగులను కూడా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. విచారణ ప్రక్రియ సజావుగా జరిగేలావిచారణాధికారినికివిన్నవించుకుంటున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాత్రం డాక్టర్ నాగార్జున గౌడ్ నుండి ముడుపులు తీసుకునిడాక్టర్ నాగార్జున గౌడ్ మీద ఫిర్యాదు చేసిన ఏ.ఎన్.ఎం. నర్సులనుబెదిరిస్తూ విచారణ చేపట్టే సమయంలో డాక్టర్ నాగార్జున గౌడ్ కి వేధింపులు చేస్తున్నారని చెప్పినట్లయితే మిమ్మల్ని మీరు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని నివేదికను తయారుచేసి జిల్లాకలెక్టర్ కి నివేదికను అందజేస్తానని హెచ్చరిక చేసినాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ సక్రమంగా జరిగేలా అంటున్నారు.

### ఉద్యోగాల కల్పనకు రాజీవ్ గాంధీ

# అగ్ర ప్రాధాన్యత ఇచ్చారు

**దేశ అభ్యున్నతికి అనుక్షణం కృషిచేసిన రాజీవ్ గాంధీ**

**ఆయన సాధనకు కృషి చేయాలి.. నగర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**సీతంపేట పార్కులో కాంగ్రెస్ నేతలు ఘన నివాళులు**

**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నగర కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక సీతంపేటలో రాజీవ్ గాంధీ పార్కులో ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకుల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభ్యున్నతికి అనుక్షణం కృషిచేసిన రాజీవ్ గాంధీ ఆయన సాధనకు కృషిచేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పి.సి.సి. సెక్రటరీ అబ్దుల్లా షరీఫ్, బెజవాడ రంగారావు, పి.సి.సి. సభ్యులు కిషోర్ జైన్, ఎండి షహన్‌షా, చింతాడ వెంకటేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు చామర్తి లీలావతి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటి, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ రంగాలను పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. తల్లి ఇందిరాగాంధీ



మరణంతో భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి అనుక్షణం కృషిచేసారని కొనియాడారు. ఆర్థికంగా దేశాన్ని ముందుకు నడిపించడంతో యువతకు ఉద్యోగాల కల్పనకు అగ్ర ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. ఆనాడు ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు ప్రపంచడంలో భారత దేశం ఐటి రంగంలో పోటీ పడుతోందన్నారు. నేటి కాలంలో నాయకులు పరదాలు వేసుకుని వేల మందిని సెక్యూరిటీగా పెట్టుకుని పాలన సాగిస్తుంటే ఆయన సాధారణ వ్యక్తిగా అందరిని అప్యాయంగా పలుకరిస్తూ పాలన సాగించారన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, అధికారంలోకి తేవడానికి కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అందరూ కృషిచేయాలని కోరారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 200 మంది కళాశాల, పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు యిజ్జరౌతు సత్యనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బత్తిన చంద్రరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల వీర్రాజు, రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండ గోవింద రాజు, సురేష్ , శ్రీను, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

### జాంపేట బ్యాంకు

# పాలకవర్గం ఏకగ్రీవం

**బొమ్మన రాజకుమార్ సంప్రదాయ ఆలోచనకు గౌరవం ఇచ్చాం**

**డైరక్టర్లలో టీడీపీ, బీజేపీ,జనసేన, వైసీపీ, కమ్యూనిస్టులు**

**త్వరలో తల్లికి వందనం ప్రారంభిస్తాం : సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సంప్రదాయాలను, దివంగత చైర్మన్ బొమ్మన రాజకుమార్ ఆలోచనలను గౌరవించి జాంపేట కోపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవం అయ్యేందుకు పెద్దల సహకారంతో కృషి చేశామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం బ్యాంకు చైర్మన్ బొమ్మన జయకుమార్, వైస్ చైర్మన్ రొబ్బి విజయశేఖర్, డైరెక్టర్లతో కలిసి ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడారు. అధికారంఉందనే అహంకారంతో ప్రవర్తించకుండా జాంపేట బ్యాంకు అభివృద్ధి కోరుకునే పెద్దలతో సంప్రదించి అందరి ఆశీర్వాదంతో పాలకవర్గాన్ని ఏకగ్రీవం చేశామన్నారు. చైర్మన్ బొమ్మన జయకుమార్ టీడీపీలో చేరి సహకరించారని, సహకార స్ఫూర్తికి తూట్లు పడకుండా బ్యాంకు అభివృద్ధి సాధించాలని తమ కూటమి ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. స్థానిక పరిస్థితులనుబట్టి పాలకవర్గంలో టీడీపీ జనసేన బీజేపీ, వైసీపీ, కమ్యూనిస్టులు ఉన్నారని వివరించారు. దీనికి మంత్రి కందుల దుర్గేష్, జనసేన నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, వై.శ్రీను సహకరించారని తెలిపారు. బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలనేది తమ ఆకాంక్ష అని చెప్పారు.గత వైసీపీ హయాంలో ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో దుర్వినియోగం అయిన రూ. 1.70 కోట్లపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, వారినుంచి ప్రతి రూపాయి వసూలు చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఆవ భూముల కొనుగోలు అవినీతిపై సీఎంవో నుంచి సమాచారం అందిందని, రాజానగరం నుంచి మొత్తం డేటా వచ్చిందని, ఎవరి అక్కౌంటులో ఎంతపడిందనేది తేలుస్తామని, ఎవరినీ వదిలిపెట్టేదిలేదని హెచ్చరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా దీనిపై హౌస్ కమిటీ వేయాలని అన్నారని తెలిపారు.విలేకర్ల సమావేశంలో డైరెక్టర్లు ద్వారా పార్వతిసుందరి, బీరా శ్రీనివాస్ (రాజు), పూర్ణిమ ప్రసాద్, జామిశెట్టి గాంధీ, మహంతి లక్ష్మణరావు, జామి కృష్ణ,కనకం నాగేశ్వరరావు (నాని), బూర రామచంద్రరావు, యాంద్రపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ కర్రి రామారెడ్డికి

# అరసం ఘన సత్కారం

**పడాల వీరభద్రరావు రచించిన 'అల్లూరి వాస్తవ చరిత్ర' గ్రంథం విడుదల**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అరసం తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు, నిత్య విద్యార్థి డాక్టర్ కర్రి రామారెడ్డి అమ్ముల పొదిలో మరో పాశుపతాస్త్రం చేరి, 38వ డిగ్రీ పొందిన సందర్భంగా అరసం తూ.గో.జిల్లా శాఖ ఘనంగా సత్కరించింది. మంగళవారం స్థానిక ప్రకాష్ నగర్ లోని మానస హాస్పిటల్ లో జరిగిన అరసం తూ.గో.జిల్లా శాఖ అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ డాక్టర్ కరి రామారెడ్డి నిత్య విద్యార్థిగా 38 డిగ్రీలు,రాష్ట్రపతిచే అవార్డు పొంది రాజమహేంద్రవరానికే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలిచారని అన్నారు. ఆయన తూ.గో.జిల్లా అరసం గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించడం గర్వకారణం అన్నారు. అలాగే ఈ సంవత్సరం జనవరిలో పడాల రామారావు జీవితం-సాహిత్యం, ఇప్పుడు ఆగస్టు 15న 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలైన అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర గ్రంథాల ముద్రణకు డాక్టర్ రామారెడ్డి సహాయ సహకారాలు అందించారని, ఈ రెండు గ్రంథాలు అరసం తూ.గో.జిల్లా ప్రచురించడం జరిగిందని పడాల వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు రచించిన అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర గ్రంథాన్ని డాక్టర్ కర్రి రామారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డిని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్. పృథ్వి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే అల్లూరి వాస్తవ చరిత్ర గ్రంథ ముద్రణకు సహకరించిన దాత అరసం జిల్లా కార్యవర్గ సభ్యుడు సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజును అరసం జిల్లా కార్యదర్శి బిహెచ్వి రమాదేవి, ఉపాధ్యక్షుడు పివిబి సంజీవరావులు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు డాక్టర్ కర్రి రామారెడ్డికి, లోలభట్టు శ్రీనివాసరాజులకు అల్లూరి వాస్తవ చరిత్ర పుస్తకాలను అందజేశారు. అరసం కార్యవర్గ సభ్యులందరికీ పుస్తకాలను బహుకరించడం జరిగింది. తొలుత అరసం జిల్లా కార్యవర్గ సభ్యుడు బూడిద వీర్రాజు స్వాగతం పలుకుతూ డాక్టర్ కర్రి రామారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. రచయిత మల్లెమొగ్గల గోపాలరావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

### ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్

# సేవలు ప్రశంసనీయం

**పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు**



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అంత్యక్రియలు నిర్వహించడానికి తగిన వసతి సదుపాయములు లేక ఇబ్బంది పడుతున్న వారి అవసరం కోసం గతంలో నిర్మించిన రుద్ర భవనంలో సేవ చేస్తున్న అమలాపురం.ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ సేవలు ప్రశంస నీయమని పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రద్దరాజు అన్నారు. ఆయన రుద్ర భవన్ ను సందర్శించారు. గిడుగు రుద్ర రాజు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఆయన కేటాయించిన ఎమ్మెల్సీ నిధులు, ఆయన చొరవతో కెవిపి రామచంద్రరావు ఎంపీ లార్డ్స్ సమకూర్చి భవనాన్ని నిర్మించారు. అమలాపురం మున్సిపల్ రోటరీ కైలాస భూమి బయట వైపు ఉన్న రావి చెట్టుకి చేర్చి ఈ భవన నిర్మాణం సాగింది. బ్రాహ్మణ సంఘ ప్రముఖులు కొత్తూరి శ్రీనివాస్,రోటరీ సభ్యులు వరద మల్లేశ్వరరావు, ఆర్ డి ఎస్ ప్రసాద్, ఆత్కూరి గిరి, ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధా కొండ, జర్నలిస్ట్ ముక్కామల చక్రధర్ కూడా భవనాన్ని సందర్శించినవారిలో ఉన్నారు. ఆధ్యాత్మిక, విద్యా, విజ్ఞాన, ఉపాధి కల్పన, అన్నప్రసాద వితరణ మొ.గు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడు ఈ భవనాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ట్రస్ట్ సభ్యులు కోరుతున్నారు.



### అమలాపురంలో జేఏసీ

# అత్యవసర సమావేశం

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :**
అమలాపురం పట్టణం సూర్యనగర్ లో ఉండ్రు బాబ్జీ స్వగృహం లో మాల మహానాడు జేఏసీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పలువురు వక్తలు మాట్లాడుతూ రేపు జరిగే భారత బందు లో వర్గీకరణ వ్యతిరేక వాదులు , ప్రజాస్వామిక వాదులు, రాజ్యాంగ పరిరక్షకులు , అందరు రేపూజరగబోయే భారత బంధు లో శాంతియుతంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో భీమరావు , చికురుమెల్లి కిరణ్ కుమార్, ఉండ్రు బాబ్జీ, జల్లి శ్రీనివాసరావు, మల్లేశ్వరావు,నాతి శ్రీను, మెండు డేవిడ్ రాజు, జల్లి శేఖర్, పొలమూరి మాణిక్యాలరావు , గెద్దాడ బుద్ధ రాజు, ఉబ్బన శ్రీను, గుటం సాయి, పెయ్యాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్ట గలిగే

# పనులు గుర్తించండి

**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులతో ఎంపిడిఓ ఉపాధి హామీ పథకం లో 2024-25 లో చేపట్ట వలిసిన పనులు గుర్తింపు పై సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన సూచనల మేరకు మండలంలోని గ్రామాల్లో ప్రధానంగా అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం, తూఫాన్ షెల్టర్లు నిర్మాణం, పాఠశాల ప్రహరీ నిర్మాణం, పశువుల షెడ్, ఉద్యానవన పంటలు వేయడం, సిసి రోడ్లు, డ్రైయిన్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం కు ప్రతిపాదనలు ఆయా శాఖల అధికారులు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏఇ రవి సంపన్న, ఆర్ డ్బ్యూ ఎస్ ఏ ఇ స్వామి, ఈఓ ఆర్డీ సత్యనారాయణ, ఏపిఓ శ్రీను బాబు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలపై అత్యాచారాలకు నిరసనగా

# కంబాల శాంతి ర్యాలీ

**రాహుల్ మమతలకు గుణపాఠం చెప్పాలి**




**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** బంగ్లాదేశ్ కలకత్తాలలో హిందువులు మహిళలపైన జరుగుతున్న అమానుషాలకు నిరసనగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామ సేన సమితి అధ్యక్షుడు కంబాల శ్రీనివాసా ఆధ్వర్యంలో భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మంగళవారం కంబాల ఆధ్వ ర్యంలో బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలు, కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమితను అత్యంత పాసవికంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి దుశ్చర్యలకు కొమ్ముకాస్తున్న రాహుల్ గాంధీ, మమత బెనర్జీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన హెచ్చరించారు. బంగ్లాదేశ్లో సుమారు 440 మంది స్త్రీ,పురుషులను నగ్నంగా చిత్రహింసలకు గురిచేసి మర్మంగాలపై యాసిడ్ పోసి అత్యంత ఘోరంగా హింసించిన సంఘటన యావత్ మానవజాతి సిగ్గుపడవలసిన విషయమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులు క్రైస్తవులు బౌద్ధులపై జరుగుతున్న దాడులకు కారణమైన వారిని వదిలిపెట్టకూడదని, ఇటువంటి సంఘటన ఎక్కడ జరిగిన తాను ముందుండి పోరాడి, అవసరమైతే న్యాయపరంగా సుప్రీంకోర్టు వరకు వెళతానన్నారు. హైందవ ధర్మ పరిరక్షణకు కులమతాలకు అతీతంగా ప్రతి మహిళ నడుం బిగించాలని, హిందూ ధర్మ పరిరక్షణే తమ ధ్యేయమన్నారు. హిందూ ధర్మ పరిరక్షణర్థం అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. అక్టోబర్ మాసంలో తాను భారతీయ జనతా పార్టీ తీర్థపుచ్చుకుంటున్నట్టు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వంతోనే హిందూ ధర్మ పరిరక్షణ, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ర్యాలీకి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి తమన్న దొర, వర్షాల ప్రసాద్, హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సమితి కమిటీ సభ్యులు, పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు**






**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక గర్ల్స్ హై స్కూల్ హాస్టల్ మరియు కాలేజీ గర్ల్స్ హాస్టల్ లో కోల్కత్త లో జూనియర్ డాక్టర్ పై అత్యాచారానికి,హత్యకి వ్యతిరేకంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో నిరసన మరియు కొవ్వొత్తులతో నిర్భయకు నివాళులర్పించారు. పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు,పివైఎల్ జిల్లా నాయకులు భీమశంకరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కోల్ కత్త లోని అర్జికార్ వైద్యకళాశాల విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలు పై అత్యంత దుర్మార్గంగా అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, జూనియర్ వైద్యురాలు అత్యాచార కేసును నిష్పక్షపాతంగా విచారణ జరపాలని,దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.దేశంలో ఎక్కడ కూడా విద్యార్థులకు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని,పాలకవర్గాలు ప్రజా ప్రతినిధులకు,(ఎఎన్సి )కంపెనీలకు రక్షణ కల్పించినంతగా దేశంలో మహిళలకు విద్యార్థులకు రక్షణ కల్పించడంలో విఫలవుతున్నారు.దేశంలో ఆవులుకున్న రక్షణ మహిళలకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ దేశంలో నిర్భయ,అభయ ఎన్ని చట్టాలు వచ్చిన మహిళకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు.జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసిన సంజయ్ కుమార్ సుప్రీం కోర్ట్ సుమోటోగా స్వీకరించి విచారణ వేగవంతం చేయాలని, అత్యాచార,హత్య కేసుల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ద్వారా న్యాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పి. వై.ఎల్ జిల్లా నాయకులు అంబటి కృష్ణ, దుర్గాప్రసాద్, జ్యోతి, రేవతి నాగేశ్వరి, శైలజ, భవాని తదితరులు పాల్గొన్నారు.

### మంచి వ్యవసాయ పద్ధతులుతో

## పొలం బడి కార్యక్రమం



**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం కుమ్మురు గ్రామం పరిధిలో మామిల్లగూడెం గ్రామ పొలాల్లో ఐటీసీ బంగారు భవిష్యత్తు వారి సహకారంతో సొసైట్ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవరకొండ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ రైతులు కలుపు మందులను వాడరాదు అని వెద వరి సాగులో కలుపు నియంత్రణ చాలా ముఖ్యమైన విషయమని వివరిస్తూ మనుషులతో కలుపు తీయించడం వలన వేరే వ్యవస్థ బాగా కదిలి చెడు గాలి బయటకు పోయి మంచి గాలి వేరు వ్యవస్థకు అంది పీచు వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది పోషకాలను గ్రహించడానికి దోహదపడుతుంది అలాగే ప్రతి వరి దుబ్బుకు ఎక్కువ పిలకలు వచ్చే అవకాశం ఉందని తద్వారా రైతు ఆర్థికంగా లాభాలు పొందడానికి అవకాశం ఉంటుందని రైతులు పురుగుమందులను పిచికారీ చేసే సమయంలో రక్షణ కోటు విధిగా ధరించాలని ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కల్పిస్తూ, చీడ పీడల నియంత్రణలో మెళకువలు గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గణేష్ గారు, గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్, సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సురేష్ ,వీరబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

### దోమల్లేని సమాజం

## ప్రజారోగ్యానికి సోపానం



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆడ ఎనాఫిలిస్ దోమ వలన ప్రపంచ మానవులకు మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20 న కనుగొన్న సందర్భంగా ఈ రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20 న ప్రపంచ దోమల (నివారణ) దినాన్ని జరుపుకుంటూ ఉన్నామని శంఖవరం మండల వైద్యాధికారి ఆర్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ముందుగా సర్ రోనాల్డ్ చిత్ర పటానికి వైద్యులు, సిబ్బంది పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దోమల రహిత గ్రామాల నిర్మాణానికి కృషి చేస్తామని సిబ్బంది ప్రమాణం చేసారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి సత్యనారాయణ మాట్లాడుతూ దోమ రహిత సమాజం – ఆరోగ్యానికి సోపానం, ఆ దిశగా అందరం కృషి చేద్దామని పిలుపును ఇచ్చారు. మరో వైద్యులు శెట్టిబత్తుల శ్రీ రామ్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఎల్లో ఫీవర్, రివర్ రఫ్ట్ ఫీవర్, ఫైలేరియా, జికా వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే దోమలు ఉత్పత్తిని నిర్మూలించ డానికి డ్రై డే – ఫ్రైడే కార్యక్రమాన్ని సిబ్బంది పటిష్ఠంగా నిర్వహించాలని కోరారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎర్రబ్బాయి మాట్లతూ దోమలు కట్టడికి అబేట్ స్ప్రేయింగ్, యాంటీ లార్వల్, ఫీవర్ సర్వే, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఫాగింగ్ చేస్తున్నామని వివరించారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో ఇటీవల కురిసిన వర్షపు నీటిలో దోమలు ఉన్నాయోమోనని ఆస్పత్రి సిబ్బంది బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిహెచ్ఓ మేరీమణి, పి.హెచ్ఎన్ మేరీ, హెచ్.వీ.వెంకట లక్ష్మీ, సచివాలయం ఏఎన్ఎంలు, ఎంఎల్.హెచ్.పీలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఐటీ రంగానికి ఆద్యులు రాజీవ్ గాంధీ

### కామన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**అమలాపురం న్యూస్, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధీరుడు దివంగత రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. భారతరత్న మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అమలాపురం సమీపం లోని బండారు లంక వద్ద మంగళవారం శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం ను గిడుగు ప్రారంభించారు. ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు రక్త దానం చేసి మరొక ఆపదలో ఉన్న వార్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు మాట్లాడతూ ఈ దేశం కోసం రాజీవ్ గాంధీ కలలు కన్న గొప్ప వ్యక్తి అని,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని, అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. .ఈ శిబిరంలో సుగ్గ ప్రసాద్,వస్క బాబు, రౌతు ఈశ్వరరావు, చిట్టల రామ జోగేశ్వరరావు,మాచవరపు శివ న్నారాయణ, ఏం రామ కృష్ణరావు, ఏ కుమార్ సింగ్, అల్లూరి మధురాజు, ఈ వీ ఎన్ శేషగిరిరావు,జక్కంపూడి ప్రవీణ్,వీ వెంకటేష్, వాకపల్లి రాంబాబు, అప్పన సాయి, బత్తుల సురేష్ కుమార్, జి ఎస్ వి సూర్యనారాయణ రావు ,సి హెచ్ గోపాల్ కే బి డి వెంకట్, బి రామ కృష్ణ,జక్కంపూడిసాయి శ్రీ గంగరాజు, నాగ బాలయోగి, ఝాన్సిరాణీ రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండేటి చిట్టిబాబు, మీసాల బాబీ, జైన్ సూర్యనారాయణ, కొ త్తురి శ్రీనివాస్ ,అప్పన శ్రీ రామకృష్ణ, దేసినీడి ఉదయ్ భాస్కరరావు, మహబూబ్ షకీలా, నిమ్మకాయల ప్రసాద్,గేదెల శ్రీనివాస్ , వడ్డి నాగేశ్వరరావు, ఐటీబట్టుల సుభాషిణి, రాయుడు వెంకట రమణ, యార్లగడ్డ రవీంద్ర, కుదుపూడి శ్రీనివాస్, వంటెడ్డు బాబీ , రెడ్డి బాబు, సాధనాల చిన్న సత్య నారాయణ,దేవరపల్లి రాజేంద్ర, దోనేపాటి విజయ లక్ష్మి, గోడీ భాస్కరరావు, ఆర్వీ రామరావు, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సుభాష్‌ని కలిసిన ఏపీ జెన్కో

## కార్మికుల ప్రతినిధులు



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులు కార్మికులు కలిసి వారి సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కార్మికుల వేతనాలను పెంచాలన్నారు.అదేవిధంగా ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్యలో ఉన్న దళారీ వ్యవస్థను తొలగించాలని వారి జీతాలను నేరుగా తమ అకౌంట్లోకి చెల్లించాలని మంత్రి సుభాష్ కోరారు. ఈకార్యక్రమంలో ఏపీ జెన్కో విద్యుత్ ఉద్యోగులు జేఏసీ సభ్యులు మంత్రిని కలిశారు.

### మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా

## మహిళా సమావేశం

### మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగివుండాలి




**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్**
రామచంద్ర పురం మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి వుండాలని 23వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చీఫ్ విప్ సాయిప్రసాద్ వాడ్రేవు అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో 10వ సచివాలయం 23వ వార్డుకు చెందిన డ్వాక్రా మహిళా శక్తి సంఘాలు గ్రూపు సభ్యులు సచివాలయంలో మంగళ వారం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని సాయి ప్రసాద్ మాట్లాడారు. ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ప్రవేశ పెడుతున్న అనేక పథకాలను వినియోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ సంచులు వాడకుండా పర్యావరణ పరిరక్షణ కు మహిళలు పాటు పడాలని కోరారు. వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టౌన్ మిషన్ కోఆర్డినేటర్ మంగాదేవి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు బలోపేతానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మహాలక్ష్మి, రిసోర్స్ పెర్సన్ భవాని, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

### ఘనంగా మెగాస్టార్ చిరంజీవి

## పుట్టినరోజు వారోత్సవాలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కళలకు..కులం లేదు, పార్టీలేదు, మతం లేదు.. అంతా అభిమానమేనని చిరంజీవి అభిమానులు రుజువు చేస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆగష్టు 22 వ తేదీ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు పురస్కరించుకుని సామాజిక సేవకుడు, చిరంజీవి బస్టాండ్ వ్యవస్థాపకులు పడాల శ్రీనివాసు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. పంతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పంతం కొండలరావు, తెదేపా రాష్ట్ర నాయకులు యర్రా వేణుగోపాల్ రాయుడు, జనసేన నాయకులు వై.శ్రీనివాస్, బిజెపి నాయకులు బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణ, వ్యాపారవేత్త నామాని వాసు పాల్గొన్నారు.కేకు కటింగ్ అనంతరం పర్యావరణ పరిరక్షణ కోరుతూ విద్యార్థులకు మొక్కలు పంపిణీ, గొడుగులు వితరణ, వికలాంగులకు వీల్ చైర్లు, హియరింగ్ మిషన్ లు పంపిణీ చేశారు. వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గత ఐదు రోజులుగా మూగ జీవాలకు ఆహారం వేయడం, అన్నార్తులకు ఆహార పొట్లాలు పంపిణీ, గోదావరి రేవుల్లో స్వచ్ఛ భారత్ నిర్వహించినట్టు కార్యక్రమ నిర్వాహకులు పడాల శ్రీనివాసు తెలిపారు. కార్యక్రమంలో సబ్బెల్ల వెంకటరావు, రమేష్, పడాల వెంకటేష్, వేమగిరి నుంచి ప్రకాష్ లైటింగ్ నాగేశ్వరరావు, దేసినీడి రాంబాబు, హరి, లాయర్ సునీల్, స్వతంత్ర ఆటోస్టాండ్ అధ్యక్షులు అచ్చిరెడ్డి వాసు, అల్లాటి రాజు, ఆసూరి సుధాకర్, పడాల యశోదా కృష్ణ ఫ్రెండ్ సర్కిల్ యువత, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ అదుపులో పేకాట రాయులు

### రాయవరం ఎస్సై పి. బుజ్జిబాబు

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండలం కురకాళ్లపల్లి గ్రామ శివార్లలో మంగళవారం సాయంత్రం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. రాయవరం ఎస్సై పి బుజ్జిబాబు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.1330 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఈ దాడి చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బుజ్జి బాబు తెలిపారు.

### సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

## ప్రపంచ దోమల దినోత్సవం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో బయటకు వెళ్ళేటప్పుడు పొడవాటి చేతులు కలిగిన బట్టలు ప్యాంటు ధరించాలని, రాత్రిపూట దోమ తెరలను ఉపయోగించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలవ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీటి కంటైనర్లను కవర్ చేయడం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, మలేరియా వ్యాధి సోగకుండా ఉండడానికి వర్షాకాలం వేసవి కాలంలో బాగా హైడ్రిడ్‌గా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం సీతానగరం–2 లో పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మధుమేహరోగులను, రక్తపోటు ఉన్న వారిని, గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ వి కె చైతన్య, డాక్టర్ మేఘన, డాక్టర్ ఎన్. రాజు, ఎంపీ హెచ్ ఇఓ రాయుడు, హెచ్ ఎస్ సుధాకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పీఎంపీలకు ఎల్లప్పుడూ

## అందుబాటులో ఉంటా

### ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పల్లెల్లో ప్రజలతో మమేకమై ప్రాథమిక వైద్య సేవలందించే పీఎంపీలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు మండపేట నారాయణ మూర్తి కళ్యాణమండపంలో నిర్వహించారు. జిల్లా పి ఎంపి అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వేగుళ్ళ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు పీఎంపీల సేవలు అవసరమని పీఎంపీ లు అందించే సేవలను కొనియాడారు. పేదలకు మేలైన సేవలను అందించాలని సూచించారు. పీఎంపీ ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్తానని అన్నారు.రాజమండ్రి డెల్టా హాస్పిటల్ ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఆర్ నితిన్ హాజరై మాట్లాడుతూ శస్త్రచికిత్సలలో నూతన వైద్య విధానాలు గురించి లాప్రోస్కోపిక్,లేజర్ సర్జరీ ల గురించి వివరించారు. డెల్టా హాస్పిటల్ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ సుమంత్ క్యాన్సర్ వ్యాధి గురించి మాట్లాడుతూ క్యాన్సర్ ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులువని,ప్రజలకు క్యాన్సర్ పై పీఎంపీ సభ్యులు మంచి అవగాహన కార్యక్రమాలు నిర్మిస్తున్నారన్నారు.డాక్టర్ నాగేశ్వరరావు ఎమ్డీ అత్యవసర పరిస్థితి లలో పీఎంపీలు అందించే బేసిక్ లైఫ్ సపోర్ట్(బీఎల్ఎస్) పై శిక్షణ అందించారు. ఈ శిక్షణ తీసుకున్న పీఎంపీ లకు రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు చే బీఎల్ఎస్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా తోరాటి ప్రభాకర రావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అన్ని నియోజకవర్గాల్లో అక్కడ ఉండే ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిపారు.పీఎంపీ ల సమ స్యల పట్ల స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వేగుళ్ళను ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ సదస్సులో హాజరైన వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కా రించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి మట్టా వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బల్లా వెంకట రవణ, అన్ని మండలాల అద్యక్ష,కార్యదర్శి,కోశాధికారులతోబాటు 200 మంది సబ్యులు పాల్గొన్నారు. మండల ప్రదానకార్యదర్శి యిరవాడ రవికుమార్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

### రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించి

## అమలు చేసిన మహనీయుడు

### భారతదేశంలో ఐటీ విప్లమానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ
### జయంతి వేడుకల్లో కాంగ్రెస్ జాతీయ నాయకులు గిడుగు రుద్రరాజు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి కార్యక్రమాన్ని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ అధ్యక్షతన స్థానిక నాయకుడు కాటెం రవి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గిడుగు రుద్రరాజు, రాజమహేంద్రి విద్యాసంస్థల అధినేత టి.కె విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక జాంపేట బ్రిడ్జ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆయన భారతదేశ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, యువత కోసం తీసుకొచ్చిన ఐటి విప్లవం, పంచాయతీ రాజ్ చట్టం, మరియు మహిళల సాధికారతకు చేసిన కృషిని ప్రశంసించారు. దేశంలోనూ, రాష్ట్రంలోను ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉంటూ ప్రజల పక్షాన అధికార పార్టీని నిలదీస్తుంది కేవలం కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 11 మంది శాసనసభ్యులు ఉన్నప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు రాకుండా తన బాధ్యతను మరిచారన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా రాహుల్ గాంధీ ప్రధానిగా గెలుపొంది దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి విముక్తి కల్పిస్తారని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పూనుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేసిన మహనీయుడు అని అభిప్రాయపడ్డారు. అనంతరం సుమారు వందమంది మహిళలకు చీరలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడా వెంకట్, బిల్డర్ బాబీ,బర్రె సుబ్రహ్మణ్యం, బెజవాడ రంగరావు, మాతా శారదా,లీలావతి, బత్తిన చంద్రారావు, చమర్తి లీలవతి,మండా రాజు, వి. సత్యనారాయణ, మైనారిటీ నాయకులు అబ్దుల్లా షరీఫ్ మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### డా. అరిపిరాల "అంత్యానుప్రాస'
# 23న తొలి తెలుగు నిఘంటువు" ఆవిష్కరణ




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** 'తెలుగు వెలుగు డా. అరిపిరాల నారాయణ రావు ఆరేళ్లపాటు శ్రమించి రూపొందించిన తెలుగులో మొదటి అంత్యానుప్రాస నిఘంటువు ఆగస్టు 23 శుక్రవారం సాయంత్రం 5. 30గంటలకు ఆవిష్కరణ కాబోతోంది. స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో సుహృన్మండలి పక్షాన జరిగే ఈ సభకు రాష్ట్రపతి పురస్కార గ్రహీత,మహా మహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ (ఇంచార్జి) డా. వై. శ్రీనివాస రావు పుస్తకావిష్కరణ చేస్తారు. మల్కిపురం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. పొన్నపల్లి శ్రీరామారావు సమీక్ష చేస్తారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్రపతి పురస్కార గ్రహీత డా కర్రి రామారెడ్డి, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, నరసాపురం శ్రీ వై.ఎన్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా చినమిల్లి సత్యనారాయణ రావు గౌరవ అతిథులుగా పాల్గొంటారని, అందరూ ఆహ్వానితులేనని సుహృన్మండలి తెల్పింది.

### రాజమండ్రిలో అంగరంగ వైభవంగా
# శ్రీనివాసుడి కళ్యాణం

**మన్యం ఫణికుమార్,సునీత దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా టీటీడీ వేద పండితుల మంత్రోచ్ఛారణలతో నగరం మారు మ్రోగింది**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి కళ్యాణం జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్త మన్యం ఫణికుమార్ శ్రీమతి సునీత దంపతుల ఆధ్వర్యంలో టీటీడీ వేద పండితుల మంత్రోచ్ఛారణతో వైభవంగా శ్రీనివాసుడి కళ్యాణం జరిగింది. అన్నమాచార్య సంగీత విభావరి ఆధ్వర్యంలో గోదావరి తీరం రాజమహేంద్రవరం అత్యంత వైభవంగా భక్తుల కు కనుల పండుగ ఈ కళ్యాణ నిర్వహించారు. సోమవారం సాయంత్రం రాజమండ్రి జే.ఎన్. రోడ్ లోని మన్యం ఎస్టేట్లో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ కళ్యాణంలో మాజీమంత్రి సిద్ధా రామయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నగరానికి సంబంధించిన రాజకీయ ప్రముఖులు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఆకుల వీర్రాజు కళ్యాణాన్ని వీక్షించి తరించారు. మంచిరాజు హేమలత ఆధ్వర్యంలో హరే శ్రీనివాస భక్త బృందం సుమారు 500 మంది కోలాటం చేసి భక్తులను అలరించారు. 5000 మంది భక్తులు పాల్గొన్నారు. ఎక్కువ సంఖ్యలో వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాజి వైసిపి ఎమ్మెల్యే ద్వారంపూడి బహిరంగ లేఖ



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్** రేషన్ బియ్యం అక్రమ రవాణా,నిల్వలు పై ఆరోపణలు ఎదురకొంటున్న మాజి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ కాకినాడ సిటీ టీడీపీ ఎమ్మెల్యే కొండబాబు కి బహిరంగ లేఖ రాసారు. ప్రశాంతంగా వున్న కాకినాడలో రాజకీయ కుట్రతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కక్ష సాధింపు చర్యలుతో పాటు తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఇలాంటి కేసులు పెట్టినా వాటిని చట్టప్రకారం ఎదుర్కోవడానికి సిద్ధంగా వున్నానని ద్వారంపూడి లేఖ ద్వారా తెలియజేశారు.

### రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థలో
# వరల్డ్ ఫోటోగ్రాఫిక్ డే సందర్భంగా బి.ఎస్.సి





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** యానిమేషన్ విద్యార్థులు తమ ప్రతిభను ఉపయోగించి ఫోటోగ్రాఫిక్ డే రెండు రోజుల పాటు ఎగ్జిబిషన్ ఏర్పాటు దేశారు. దానిలో భాగంగా ఫోటో గ్రాఫిక్స్,ఆర్ట్ గేలరీ, లైవ్ స్కెజేస్, 3డి ప్రింటింగ్, కార్ గేమింగ్ మరియు గేమ్ టోర్నమెంట్ వంటివి విద్యార్థులు కనువాందు పరిచారు. ఈ కార్యక్రమం మొత్తం ఆదిత్య యాని మేషన్ ప్రిన్సిపాల్ ఏం చంద్రశేఖర్ ఆద్వర్యం లో జరిగింది.దీనికి ముఖ్య అతిధులు గా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాత్ సీ హెచ్.ఫణికుమారి, సి.ఆర్.టి డైరెక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, బి స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ మరియు మహిళ కళాశాల ప్రిన్సిపాల్ షేక్. రెహమాన్, ఎన్.ఎస్.ఎప్. హెడ్‌జివి ఎస్ నాగేశ్వరావు విచ్చేసి విద్యార్థులను ప్రశంసించి ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేసినారు.

### రాజ్యాంగం విరుద్ధం ఎస్సి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకిస్తూ
# బంద్‌ను జయప్రదం చేయండి

**దళిత నాయకులు ఉల్లంరవి**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగం విరుద్ధమని నిరసన వ్యక్తం చేస్తూ నేడు జరిగే భారత బంద్ నీ జయప్రదం చేయాలని దళిత నాయకులు ఉల్లం రవి ఒక ప్రకటనలో కోరారు.ఈ సంధర్బంగా అయన తెలుపుతూ భారత దేశంలో అన్నదమ్ములుగా ఉండే మాల,మాదిగలను విడదీసే దోరణి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి అని ఈ చర్యను పూర్తిగా ఖండిస్తున్నాను,అలాగే ఈ తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు,రేవంత్ రెడ్డి కూడా వారి రాజకీయ లబ్ధి కోసమే తప్పా ఏమీలేదు,రాబోయే రోజుల్లో ఈ చర్యలు మానుకోవాలి,అలాగే 21న దేశ వ్యాప్తంగా పెద్దలు ఇచ్చిన బంద్ కు మా పూర్తి మద్దతు తెలుపుతూ.. బంద్ ను విజయవంతం చెయ్యాలి మాలలు, మాల ఉపకులాలు అందరూ ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.

### శెట్టిబలిజి నూతన సంఘం
# ఏర్పాటు కాలేదు

**ఈనెల 18న జరిగిన తాలూకా చెట్టిబలిజి ఎన్నిక జరగలేదు : పిల్లి సూర్యప్రకాష్**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పట్టణంలోని శెట్టిబలిజ సంఘ భవనంలో ఈనెల 18న కట్టా సూర్యనారాయణ అధ్యక్ష తన నిర్వహించిన తాలూకా శెట్టిబలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికకు వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ సూర్యప్రకాష్ మరియు రాజ్యసభ సభ్యులు అధ్యక్షులు పిల్లి సుభాస్ చంద్ర బోస్ ఆహ్వానించుట జరిగింది. ఈసమావేశానికి హాజరైన తరువాత కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని సూర్యప్రకాష్ అన్నారు.అలానే మా సమక్షంలో ఎటువంటి ఎన్నిక జరగలేదని ఒక ప్రకటలో సూర్యప్రకాష్ అన్నారు.

### భారత్ బంద్‌ను
# జయప్రదం చేయ్యండి

**బంద్‌కు పిలుపునిచ్చిన రామరాజులంక జేపసీ నాయకులు**





**రాజోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజోలు రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణకు నిరసనగా జరుగుతున్న భారత్ బంద్‌ను జయప్రదం చేయ్యాలని మాలల న్యాయపొరట రామ రాజులంక జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ రోజు రామరాజులంక గ్రామంలో ఉన్న బ్యాంక్‌లు గవర్నమెంట్ పాఠ శాలలు, ప్రైవేట్ పాఠశాలలు చిరు వ్యాపారస్తులు,గ్రామ పంచా యితీ ఆరోగ్య కేంద్రాలు, వద్దకు వెల్లి రేపు జరిగే భారత్ బంద్ కి సహకరించాలని కోరిన రామరాజులంక గ్రామ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యవర్గ కమిటీ సభ్యులు గ్రామ అధ్య క్షులు ఈద మనోజ్ కుమార్,ఉపాధ్యక్షులు కొల్లా బత్తుల కృష్ణ మోహన్. ప్రధాన కార్యదర్శి నల్లి నవరత్నం,ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవ రాజ్ కిరణ్, మండల కమిటీ జేఏసీ నెంబర్ ఈద శరత్ కార్యవర్గ సభ్యులు చొప్పల శ్రీను,రాపాక వీర్రాజు, మోకా సుందర శేఖర్, గంట చిట్టిబాబు, ఈద రాజు, గంట కిశోర్ పాల్గొన్నారు.

### వెలుగుబంధ లేఅవుట్ పరిశీలించిన
# కలెక్టర్ ప్రశాంతి



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజానగరం మండలం వెలుగుబంద లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం పరిశీలించి మౌలిక వసతులపై ఆరా తీశారు. మంగళవారం వెలుగు బంధ లేఔట్‌ని పరిశీలించిన అనంతరం మౌలిక వసతులపై లబ్ధి దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు వంటివి మరింత మెరుగు పరచాలని, లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ఈ లేఅవుట్‌లో మరింత మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునే విధంగా క్షేత్రస్థాయి లో అధికారులు అవగాహన కల్పించాలని, మెరుగైన వసతులు కల్పిం చేందుకు అది అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, రెవెన్యూ, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జాయింట్ కలెక్టర్ చినరాముడును కలిసిన
# డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ఎస్. చినరాముడు ను కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారం పై చేస్తున్న కార్యక్రమాలను జెసి కి వివరించారు. జిల్లాలో ఆహార భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. జెసి మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకువెళ్లాలని సూచించారు, సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే చర్యలు చేపడతానన్నారు. త్వరలో డిసిపిసి సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

### భూవివాదాలను
# త్వరగా పరిష్కరించండి

**సంబంధిత శాఖతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశం**

**28వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు క్యూ కట్టిన ప్రజలు**

**బాధితుల నుంచి వినతులు స్వీకరణ**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** భూవివాదాలపై ప్రజల నుంచి ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నందున ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. సంబంధిత శాఖతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఉండవల్లిలోని నివాసంలో 28వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమరావతి నిర్మాణం కోసం పెదవడ్లపూడికి చెందిన 40 మంది వృద్ధులు కలిసి సేకరించిన రూ. 28వేల విరాళాన్ని "ప్రజాదర్బార్" లో మంత్రి నారా లోకేష్ ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అభినందనలు తెలిపారు.

**చెరువు ఆక్రమణలు తొలగించండి :** మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. వైకాపా అండతో గ్రామంలోని ఉప్పలపాటి చెరువు కట్టను కొంతమంది ఆక్రమించారని, దీంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. పెద్దవడ్లపూడిలో దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న 40 ఎకరాల రైతు పట్టా భూములను 2010లో నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రికార్డులు పరిశీలించి 22-ఏ నుంచి తమ భూములు తొలగించాలని గ్రామానికి చెందిన బాధిత రైతులు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. దివ్యాంగుడనైన తనకు ఎలాంటి ఆధారం లేదని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన షేక్ మౌలాలి విజ్ఞప్తి చేశారు. చిట్యాల ఐలమ్మ రజక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని ఉండవల్లి గ్రామానికి చెందిన రజక సోదరులు కోరారు. బీకామ్ కంప్యూటర్స్ చదివిన తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని దుగ్గిరాలకు చెందిన చల్లపల్లి వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వినతులు :** మాజీ మంత్రి కాకాణి అండతో భూమిని కబ్జా చేశారు. నెల్లూరు జిల్లా సైదాపురం రెవెన్యూ పరిధిలో వంశపారంపర్యంగా వచ్చిన తన రెండెకరాల భూమిని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అండతో కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని నెల్లూరుకు చెందిన రావిళ్ల శ్రీనివాస నాయుడు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. పోలియో వ్యాధి బారినపడి మంచానికే పరిమితమైన తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఎమ్.మల్లికార్జునరావు విజ్ఞప్తి చేశారు. పుట్టుకతో దీర్ఘకాలిక చర్మవ్యాధి బారినపడిన తమ కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మద్దిగుంట జగదీష్ చంద్రప్రసాద్ కోరారు. చీరాల లారీ ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన యూనియన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ కు ఆదేశాలు ఇవ్వాలని అసిసియేషన్ ప్రతినిధులు కోరారు. లాక్ డౌన్ సమయంలో అధికారులు రెన్యువల్ చేయలేదని, ఇప్పుడు జిల్లా మారడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం సేకరించిన తన 18 సెంట్ల స్థలానికి నష్టపరిహారం చెల్లించలేదని, విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన కళ్లేపల్లి కృష్ణ విజ్ఞప్తి చేశారు. అనియత విద్య బోధక, పర్యవేక్షకులకు అర్హతను బట్టి వయస్సుతో నిమిత్తం లేకుండా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో నియమించాలని నాన్ ఫార్మల్ ఎద్యుకేషన్ సూపర్ వైజర్స్ అండ్ ఇన్ స్ట్రక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న బీఈడీ, రికార్డు ఫీజులు తగ్గించాలని ఎన్ఎస్ యూఐ ప్రతినిధులు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. పార్ట్ టైం జాబ్ ఆశచూపి నకిలీ బ్యాంక్ అకౌంట్ ద్వారా రూ. 16 లక్షల వరకు సైబర్ మోసానికి పాల్పడ్డారని, విచారించి తగిన న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కామకూరుకు చెందిన వి.గురేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. కజకిస్థాన్ లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు గత వైసీపీ ప్రభుత్వం విదేశీ విద్య సాయం నిలిపివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తిరిగి మంజూరు చేయాలని కృష్ణా జిల్లా నూజివీడుకు చెందిన గొల్లమందల శ్రీను కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# ఈనెల 21న భారత్ బంద్..!!

**స్కూల్లు కాలేజీలు ఇతర వాణిజ్య సముదాయాలు మూసివేత**




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో వివిధ సమస్యలపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. మణిపూర్ అల్లర్లతో పాటు పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ హత్యాచార సంఘటనతో దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యాపిస్తున్నాయి. ఇక రైతులు కూడా తమ డిమాండ్‌లపై మరోసారి తీవ్రస్థాయిలో ఉద్యమం నడిపేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే మరోఉద్యమం రాజుకుంటోంది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఉద్యమిస్తామని ఓ సంఘం ప్రకటించింది. అందులో భాగంగా భారత్ బంద్‌కు ఆ సంఘం పిలుపునిచ్చింది.

**21న భారత్ బంద్ :** ఎస్సీ,ఎస్టీ విభజన, క్రిమిలేయర్ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలిపింది. కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల్లో విబేధాలు సృష్టించడానికి వర్గీకరణను తీసుకొచ్చారని ఆ సమితి ఆరోపించింది. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు చేస్తామని ప్రకటించింది. అందులో భాగంగా ఆగస్టు 21వ తేదీన దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపింది. దేశంలో వివిధ సమస్యలపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. మణిపూర్ అల్లర్లతోపాటు పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ హత్యాచార సంఘటనతో దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యాపిస్తున్నాయి. ఇక రైతులు కూడా తమ డిమాండ్‌లపై మరోసారి తీవ్రస్థాయిలో ఉద్యమం నడిపేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే మరో ఉద్యమం రాజుకుంటోంది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఉద్యమిస్తామని ఓ సంఘం ప్రకటించింది. అందులో భాగంగా భారత్ బంద్‌కు ఆ సంఘం పిలుపునిచ్చింది.

# సెప్టెంబరు 14న జాతీయ లోక్ అదాలత్

## రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎమ్.బబిత

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 14 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నున్న అన్ని న్యాయ స్థానముల ఆవరణములలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంటర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) ఎమ్.బబితా తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన పోషకులు జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు కార్య నిర్వాహక అధ్యక్షులు, న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇందుకు సంబందించి ఇప్పటికే ఆదేశాలను జారీచేయడం జరిగిందని ఆమె తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం దగ్గర్లోనున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు మరియు కోర్టుల ముందుకు రాని రాజీ పడదగిన తగాదాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ అవార్డులు లేని అంతిమ తీర్పు, లోక్ అదాలత్ లో



కేసులు పరిష్కరించుకొనుట ద్వారా సామరస్య పూర్వకమైన పరిష్కారాన్ని త్వరితగతిన పొందటంతో పాటు పెండింగ్ లో ఉన్న రాజీపడిని కేసులలో చెల్లించిన కోర్టు ఫీజును కూడా వాపసు పొందవచ్చని ఆమె తెలిపారు. ప్రజలు, కక్షిదారులు అందరూ తమ దగ్గరలోని కోర్టు ఆవరణల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లను సద్వినియోగంచేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు, బలహీ వర్గాల వారు ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి అయినా వారి వారి సమస్యలను జాతీయ టోల్ ఫ్రీ నెంబరు 15100 కు తెలియజేసిన యెడల తగు సలహా మరియు సహాయమును అందించడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా వున్న వివిధ న్యాయసేవాధికార సంస్థల ద్వారా వివిధ న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. మహిళలు, షెడ్యూలు కులములు మరియు తెగలు, పిల్లలు, కార్మికులు మొదలగువారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులన్నారు. వీరితో పాటు సంవత్సర ఆదాయం మూడు లక్షలకు మించనివారు కూడా అర్హులని ఆమె తెలిపారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన వసతి గృహాలలో నివసిస్తున జువెనైల్స్, విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు, అనాధల సమస్యలతో పాటు వసతి గృహాల నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. జైళ్లలో ఉన్న వారికి వృత్తి నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది, దాదాపు 93 మంది ఖైదీలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్స్ ఉన్నాయని, ప్రైవేటు కేసులకు సంబందించి కూడా ఈ కౌన్సిల్స్ ఉచితంగా న్యాయసేవలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సేవలను కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వర రావు, సహాయ కార్యదర్శి యన్.జేజేశ్వర రావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్ల నిధుల విడుదల

### స్థానిక సంస్థల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సీఎం చంద్రబాబు సూచనల మేరకు నిధులు విడుదల

### గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. మేం బలోపేతం చేస్తున్నాం

**ఆర్థిక శాఖామంత్రి**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి అని మహాత్మ గాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ఇప్పుడున్న ప్రజా కూటమి ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే స్థానిక సంస్థలకు మరిన్ని నిధుల విడుదలకు నిర్ణయం తీసుకున్నాం. గ్రామ పంచాయతీలకు రూ.998 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.454 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకున్నాం. ఈ నిధులతో గ్రామ, వార్డు స్థాయిల్లో పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నిధుల విడుదలతో స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగే అవకాశం కలుగుతుంది. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. ప్రజా కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోంది.

### అర్హులైన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ పథకాలు అందించాలి

*ప్రభుత్వ లక్ష్యసాధనకు అనుగుణంగా అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పనిచేయాలి*

*ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా రేషన్ కార్డులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం*

*దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ సైకిల్లు ఇచ్చేందుకు కృషి చేస్తాం*

*బోగస్ పింఛన్లకు అడ్డుకట్ట వేయాలి, అర్హులైన చివరి వ్యక్తి వరకు పింఛను అందించాలి*

*మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి*



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని, ప్రభుత్వ లక్ష్యసాధనకనుగుణంగా అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం నాడు వెలగపూడి సచివాలయంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్స్ సంక్షేమంపై అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరాలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ కి కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి. అంద విద్యార్థులకు ఒకేషనల్, స్కిల్ కోర్సులు కూడా ప్రవేశపెట్టాలి. పాఠశాలలు ప్రారంభించే సమయానికే వారికి పాఠ్య పుస్తకాలు అందించాలి. ట్రాన్స్ జెండర్లు గుర్తింపు కార్డులు తీసుకునేలా అవగాహన కల్పించాలి. ట్రాన్స్ జెండర్లకి ప్రత్యేకంగా రేషన్ కార్డులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. ట్రాన్స్ జెండర్ లతో స్వయం సహాయక బృందాల ఏర్పాటుకు ప్రోత్సహించాలి. వారికి స్వయం ఉపాధి కల్పించి సమాజంలో గౌరవంగా బతికేలా చర్యలు చేపట్టాలి. దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలి. దివ్యాంగులకు సేవ చేసే అదృష్టం రావడం గొప్ప భాగ్యం. అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పని చేయాలి. అధికారులు సంబంధిత శాఖలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. జిల్లా కలెక్టరేట్లలో జరిగే గ్రీవెన్స్ కి ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి. బోగస్ సర్టిఫికెట్లతో పింఛన్ల పంపిణీకి అడ్డుకట్ట వేయాలి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా చెప్పిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన మొదటి నెల రూ.7000 పింఛన్ ఇచ్చాం. అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు పింఛన్లు అందించాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమం, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం సెక్రటరీ ఎ. సూర్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ డి.రవి ప్రకాష్ రెడ్డి, దివ్యాంగ కార్పొరేషన్ ఎండి ఎం.ఏ కుమార్ రాజా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### 100 మంది కాలేజీ యువతులపై

# సామూహిక అత్యాచారం

### 32 ఏళ్ల తర్వాత నిందితులకు జీవిత ఖైదు




1992లో రాజస్థాన్‌లో వెలుగులోకి వచ్చిన ఈ సెక్స్ స్కాండల్ కేసు అప్పట్లో దేశం మొత్తాన్ని కుదిపేసింది. అజ్మీర్‌లోని కాలేజీ యువతులే లక్ష్యంగా కొందరు వ్యక్తులు చేసిన అకృత్యాలు బయటికి రావడంతో ఈ సెక్స్ స్కాండల్ వెలుగులోకి వచ్చింది. 100 మందికిపైగా కాలేజీ అమ్మాయిలను సామూహిక అత్యాచారం చేసి.. వారి నగ్న ఫోటోలను వైరల్ చేశారు. ఈ క్రమంలోనే వారిని బెదిరించి.. మరికొంత మంది అమ్మాయిలను తీసుకువచ్చేలా నిందితులు బ్లాక్ మెయిల్ చేశారు. ఈ క్రమంలోనే ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నఫీస్ చిస్తీ ప్రధాన నిందితుడు అని తేల్చారు. మొత్తం 18 మంది నిందితులు ఉండగా.. అందులో 9 మందికి ఇప్పటికే శిక్షలు ఖరారు కాగా.. ఒకరు ఆత్మహత్య చేసుకున్నాడు. మరో వ్యక్తి పరారీలో ఉండగా.. ఇంకొక వ్యక్తిపై ప్రత్యేక విచారణ కొనసాగుతోంది. ఇక మిగిలిన ఆరుగురు వ్యక్తులకు జీవిత ఖైదు విధిస్తూ తాజాగా ప్రత్యేక కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. 100 మంది కాలేజీ యువతులపై సామూహిక అత్యాచారం చేసి.. వారిని బ్లాక్ మెయిల్ చేసిన.. అజ్మీర్ సెక్స్ స్కాండల్ బ్లాక్ మెయిల్ కేసులో రాజస్థాన్ అజ్మీర్‌లోని ప్రత్యేక కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. మరోవైపు.. ఒక్కొక్కరికీ రూ.5 లక్షల జరిమానా విధించింది.

### దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో

# మహిళా పారిశ్రామిక వేత్తల పాత్ర కీలకం

*చిన్న మధ్య తరహ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్*

*మహిళా పారిశ్రామికవేత్తల కున్న సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది*

*ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల స్ఫూర్తికి ప్రభుత్వం మద్దతునిస్తుంది*




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి చిన్న మధ్య తరహ పారిశ్రామిక రంగంలో మహిళల పాత్ర కీలకమని, పారిశ్రామిక రంగ స్వరూపాన్ని మార్చడంలో మహిళా పారిశ్రామికవేత్తల కున్న సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతుందని చిన్న మధ్య తరహ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కె యల్ విశ్వవిద్యాలయంలో రెండు రోజులు జరుగుతున్న జాతీయ స్థాయి మహిళా మేధో సంపత్తి వ్యాపార సదస్సు- 2024ను మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం సదస్సులో సభికుల నుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల స్ఫూర్తికి మద్దతునివ్వడమే కాకుండా, అనుగుణమైన వ్యవస్థను రూపొందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వ్యాపారంలో మహిళలకు సాధికారత కల్పించడం, వారికి అవసరమైన వనరులు, శిక్షణ మరియు ఆర్థిక సహాయాన్ని పొందేలా చేయడం కోసం రాష్ట్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలను రూపొందిస్తుందని చెప్పారు. అడ్డంకులను ఛేదించడానికి, పోటీ మార్కెట్లో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలను మహిళలకు అందించడానికి తమ వంతు ప్రయత్నం ఎప్పుడూ ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. వ్యాపార వాతావరణంలో మేధో సంపత్తి యొక్క ప్రాముఖ్యత, ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యాపార విజయానికి కీలకమైన సాధనంగా ఉద్భవించిందని చెప్పారు. మహిళల నేతృత్వంలోని ఆవిష్కరణలను రక్షించడానికి, విలువను సృష్టించడానికి దీర్ఘకాలిక వృద్ధిని సాధించడానికి మేదోసంపత్తిని అర్థం చేసుకోని ప్రోత్సాహాన్ని అందించటం కీలకమని తెలిపారు. మేము రాష్ట్ర ప్రభుత్వం తరపున వినడానికి, నేర్చుకోవడానికి సాధ్యమైన ప్రతి విధంగా మీకు సహాయం చేయడానికే తమ ప్రభుత్వం ఉందన్నారు. మీ విజయమే మా విజయమని , మీ ఎదుగుదల దేశం యొక్క అభివృద్ధికి గీటురాయి అని అన్నారు. ఈ సమ్మిట్ గొప్ప విజయాన్ని సాధించాలని, వ్యవస్థాపక ప్రయాణంలో కొత్త శిఖరాలను చేరుకోవడానికి మీలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని, శక్తినివ్వాలని మంత్రి శ్రీనివాస్ ఆకాంక్షించారు. అనంతరం కె యల్ యూనివర్సిటీ ఇన్క్యుబేషన్ సెంటర్లో పలువురు రూపిందించిన నూతన ఆవిష్కరణలను మంత్రి పరిశీలించి కె యల్ యూనివర్సిటీ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సదస్సుల ఎలిప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, నారీ శక్తి అవార్డ్ గ్రహీత కనకాల రమాదేవి, కె యల్ యు కార్యధ్ఫర్షి కోనేరు కాంచనలత, పారిశ్రామికవేత్త కె శేషుబాబు తదితరులు పాల్గొని సందేశానిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలు ,కె యల్ యు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యమైనాయని, తాము అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ఆ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసే చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. అధికారుల అంచనా మేరకు రెండేళ్లు కాకుండా ఒక సంవత్సరంలోనే ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలంటే దాదాపు రూ.4 వేల కోట్లు అవసరమని ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకుంటూ వెలిగొండ ప్రాజెక్టు ఆలస్యానికి తమ ప్రభుత్వమే కారణమంటూ నిందలు వేయడాన్ని ఖండించారు. జలవరుల అభివృద్ధికి గతంలో తమ హయాంలో రూ.68 వేల కోట్లు వెచ్చిస్తే, గత ప్రభుత్వ హయాంలో కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజక్టు పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశాన్ని పరిశీలించమని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాకు త్రాగు,సాగు నీటిని సాధ్యమైనంత త్వరగా అందించే విధంగా యుద్ధ ప్రాతిపధకన చర్యలు చేపట్టడమైందన్నారు. వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు, మొదటి, రెండవ టన్నల్ లైనింగ్ పనులు, ఫీడర్ కెనాల్ స్ట్రక్చర్, లైనింగ్ పనులకు మరియు నిర్వాశితులకు ఆర్ అండ్ ప్యాకేజీ కై మొత్తం 4 వేల కోట్లు వెచ్చించాల్సి ఉందన్నారు. ఇందుకై స్టేజ్-1 లో రూ.1,422 కోట్లు, స్టేజ్-2 లో రూ.2,157 కోట్లు మరియు ఫీడల్ కెనాల్ స్ట్రక్చర్, లైనింగ్ పనులకు రూ.400 కోట్లు వెరసి మొత్తం రూ.4 వేల కోట్లు వెచ్చించి యుద్ధ ప్రాతిపదిక పనులను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడమైందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పెండింగ్ పనులను ఆయన వివరిస్తూ వెలిగొండ ప్రాజెక్టు ప్రాథమిక టన్నల్ హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేయకుండా నీటిని వదిలితే టన్నల్ కే ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంటుంది అనే కనీస పరిజ్ఞానం లేకుండా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు వదల వచ్చు అని మాజీ ముఖ్యమంత్రి అనడం ఎంతో హాస్యాస్పదంగా ఉందన్నారు. మొదటి టన్నల్ కు సంబందించి 500




మీటర్లు, రెండవ టన్నల్ కు సంబందించి 7 కి.మి. లైనింగ్ పూర్తి కాకుండానే నిర్ధేశించిన నీటి పరిమాణాన్ని వదలడం సాధ్యం కాదు అనే విషయాన్ని కూడా అర్థం చేసుకోలేని పరిస్థితిలో గత ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. రెండవ టన్నల్ లో త్రవ్విన 2 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నల్ చివరి భాగాన వేయడం జరిగిందని, ఆ మట్టిని తొలగించ కుండా నీటిని విడుదల చేయడం సాధ్యం కాదనే కనీస పరిజ్ఞానం కూడా మాజీ ముఖ్యమంత్రి కి లేదని ఆయన విమర్శించారు. రెండవ టన్నల్ 12 వ కి.మి. దగ్గర ఉన్న టన్నల్ బోరింగ్ మిషన్ చెడిపోయి ఉంటే గత మూడు సంవత్సరాలుగా బయటకు తీసువచ్చే కనీస ప్రయాత్నాన్ని గత ముఖ్యమంత్రి చేయకపోగా, ఇప్పుడు ఆ టి.బి.ఎం.ను బయటకు తీసుకు రాకుండా ఏ విధంగా నీరు వదలగలం అని ప్రశ్నించారు. రెండవ టన్నల్ కు సంబందించి ఇంకా 30 శాతం బెంచింగ్ పనులు నిర్వహించాల్సి ఉందని, అందుకు 50 వేల నుండి లక్ష క్యూబిక్ మీటర్ల రాతి వ్యర్థాలను తొలగించాల్సి ఉందన్నారు. ఇందుకు బ్లాస్టింగ్, డ్రిల్ చేసుకుంటూ నిదానంగా నిర్వహించాల్సి ఉందని, ఎంతో సమర్థవంతంగా పనిచేస్తే ఆరు మాసాలు కాకుంటే సంవత్సర కాలం ఈ పనికి పడుతుందన్నారు. అటు వంటి పనిని గత ఐదు సంవత్సరాల్లో ఏమాత్రం నిర్వహించకుండా ఇప్పుడు మాపై నిందనలు వేయడం ఏమాత్రం సబబని ఆయన ప్రశ్నించారు. వీటితో పాటు 22 కి.మి. ఫీడర్ కెనాల్ లైనింగ్, విస్తరణ పనులు కూడా పూర్తి స్థాయిలో జరుగలేదన్నారు. మొదటి టన్నల్ ద్వారా 3 వేల క్యూసిక్కులు, రెండవ టన్నల్స్ ద్వారా 8,500 క్యూసిక్కులు వెరసి మొత్తం 11,500 క్యూసెక్కు నీరు ప్రవహించే సామర్థ్యం ఆ ఫీడర్ కెనాల్ కు లేదన్నారు. అదే విధంగా ఫీడర్ కెనాల్ ద్వారా 53 టి.ఎం.సి.ల సామర్థ్యం గల నలమల సాగర్ రిజర్వాయరుకు నీరు చేరుకుంటుదని, అయితే ప్రస్తుతం ఆ రిజర్వాయరులో అర టి.ఎం.సి. నీటిని నిల్వచేసే అవకాశం కూడా లేదన్నారు. ఈ నలమల సాగర్ రిజర్వాయరు వల్ల 11 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద నిర్వాశితులకు దాదాపు రూ.1,100 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కనీసం కోటి రూపాయలు కూడా చెల్లించలేదన్నారు. 2021 జూలై 15 వ కేంద్ర జలవనరుల శాఖ హంద్రీనివా, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను అప్రూవుడ్ ప్రాజెక్టులుగా పేర్కొంటూ, వెలిగొండను అన్ అప్రూవుడ్ ప్రాజెక్టుగా గజిట్ జారీచేస్తే గత ముఖ్యముంత్రి తన వ్యక్తిగత స్వార్థం కోసం నోరుమెదపలేదని ఆయన తప్పుపట్టారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులకు గ్రీజు కూడా పెట్టలేకపోయిందని, గేట్లు కొట్టుకుపోయాయని, సోమశిల ప్రాజెక్టు గేట్లు, షట్టర్లు రోప్స్ తుప్పు పట్టిపోయేలా చేశారని, నీరు నిండితే సోమశిల ప్రాజెక్టు గేట్లు మూస్తే గేట్లు కొట్టుకుపోతాయేమోననే ఆందోళన మాకుందని, శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు కూడా సరిగా లేకపోవడానికి కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆయన తప్పుపట్టారు.

సినీ వాయిస్ CINEMA

బరిలోకి ఘట్టమనేని రమేష్ బాబు

# నటవారసుడు



ఘట్టమనేని కుటుంబం నుంచి ఒక హీరో సినీపరిశ్రమకు పరిచయం అవుతున్నాడు అంటే అభిమానుల్లో చాలా అంచనాలుంటాయి. సూపర్ స్టార్ కృష్ణ నటవారసుడిగా మహేష్ బాబు తన తండ్రి లెగసీని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. స్టార్ డమ్ అనే పదానికి నేడు మహేష్ ఒక నిర్వచనం. అయితే కృష్ణ- మహేష్ అంతటి అందగాళ్లు రావాలి కదా? మళ్లీ మహేష్ వారసుడు గౌతమ్ కృష్ణ ఘట్టమనేని బరిలో దిగితే కానీ ఆ బ్లాంక్ స్పేస్ అలానే ఉండిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఇప్పుడు ఆ ఫ్యామిలీ నుంచి ఒక ప్రామిస్సింగ్ లుక్ ఉన్న కుర్రాడు బరిలో దిగుతుండడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇది మైండ్ బ్లాక్ చేస్తోంది. అతడి డేగ కళ్లు, షార్ప్ నోస్ చూడగానే సూపర్ స్టార్ కృష్ణ గుర్తుకు వస్తున్నారు. తాజాగా వెలువడిన అధికారిక ప్రకటన సారాంశం ఇలా ఉంది. "జయ కృష్ణ ఘట్టమనేని తన సినీ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్నారు. అతడి లేటెస్ట్ ఫోటో షూట్ .. ఎదురు చూస్తున్న అభిమానుల కోసం.. యువకుడు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాడు... ఊజింగ్ స్వాగ్...!" అంటూ అతడి లుక్ ని టీమ్ పరిచయం చేసింది. జయకృష్ణ నటించే తొలి సినిమా వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. ప్రస్తుతానికి అతడి రూపం అందరి హృదయాల్లోకి దూసుకెళ్లింది. జయకృష్ణ హీరో మెటీరియల్ అంటూ ప్రశంసిస్తున్నారు.

# గ్లామర్ క్వీన్ రమ్య

క్రేజీ లుక్స్ ఈ బ్యూటీ హుషారు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. టాలీవుడ్ లో హీరోయిన్స్ గా రాణిస్తున్న తెలుగమ్మాయిలు చాలా తక్కువ మంది ఉంటారు. అయితే ఈ మధ్య కాలంలో యంగ్ బ్యూటీస్ తమ అందంతో అవకాశాలు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందాల ప్రదర్శనలో కూడా నార్త్ బ్యూటీస్ కి మేమేమి తక్కువ కాదని ప్రూవ్ చేస్తూ దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో రమ్య పసుపులేటి ఒకరు. ఈ బ్యూటీ హుషారు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తరువాత ఫస్ట్ ర్యాంక్ రాజు, మైల్స్ ఆఫ్ లవ్, కమిట్మెంట్ సినిమాలలో రమ్య పసుపులేటి హీరోయిన్ పాత్రలలో నటించింది. ఈ సినిమాలలో గ్లామర్ పరంగా కూడా అమ్మడు అందరిని ఆకట్టుకుంది. అలాగే చదరంగం, వెబ్ సిరీస్ లలో కూడా ఈ చిన్నది కీలక పాత్రలలో నటించింది. రావు రమేష్ హీరోగా లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో తెరకెక్కిన మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం సినిమాలో రమ్య పసుపులేటి నటిస్తోంది. ఈ చిత్రంలో రావు రమేష్ కొడుకుగా యంగ్ టాలెంటెడ్ యాక్టర్ అంకిత్ కొయ్య నటిస్తున్నారు. అతనికి జోడీగా రమ్య పసుపులేటి కనిపించబోతోంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో రమ్య పసుపులేటి చాలా యాక్టివ్ గా పాల్గొంటోంది. ఈ ప్రమోషనల్ ఈవెంట్స్ లో రమ్య సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలవడం విశేషం. తాజాగా ఈ బ్యూటీ మారుతీనగర్ సుబ్రహ్మణ్యం ప్రమోషనల్ ఈవెంట్ లో ఎల్లో కలర్ షర్టు, షార్టుతో రమ్య సందడి చేసింది. ఈ లుక్ లో రమ్య చాలా ఎట్రాక్టివ్ గా కనిపిస్తుందనే మాట వినిపిస్తోంది. సరైన సినిమాలు పడితే టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ అయ్యే ఫీచర్స్ రమ్య పసుపులేటికి ఉన్నాయని నెటిజన్లు ఆమె ఫోటోలు చూసి కామెంట్స్ పెడుతున్నారు. మారుతీనగర్ సుబ్రహ్మణ్యం సినిమా తర్వాత హీరోయిన్ గా తనకి అవకాశాలు పెరుగుతాయని రమ్య ఆశిస్తోంది.



# ఉప్పెన పాప లవ్ ఇన్సూరెన్స్..




తమిళంలో లవ్ టుడే సినిమాతో ప్రేక్షకులకి చేరువ అయిన నటుడు ప్రదీప్ రంగనాథన్. తమిళంలో లవ్ టుడే సినిమాతో ప్రేక్షకులకి చేరువ అయిన నటుడు ప్రదీప్ రంగనాథన్. మొదటి సినిమాతోనే హీరోగా అలాగే దర్శకుడిగా కూడా ప్రదీప్ రంగనాథన్ సూపర్ సక్సెస్ అందుకున్నాడు. ఈ సినిమా తెలుగులో కూడా డబ్బింగ్ అయ్యి ప్రేక్షకుల ముందుకి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. లవ్ టుడే సినిమాతో ప్రదీప్ రాత్రికి రాత్రి స్టార్ గా మారిపోయాడు. ఈ యంగ్ హీరో చాలా రోజుల తర్వాత మరో ఇంటరెస్టింగ్ మూవీతో రాబోతున్నాడు. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో నయనతార ప్రొడ్యూసర్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. "లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ టైటిల్ తో ఈ సినిమా రెడీ అవుతోంది. యూత్ ఫుల్ లవ్ అండ్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని విగ్నేష్ శివన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో కృతి శెట్టి ప్రదీప్ రంగనాథన్ కి జోడీగా నటిస్తోంది. తమిళంలో కృతి శెట్టికి ఇది రెండో సినిమా కావడం విశేషం. ఇప్పటికే ఈ బ్యూటీ కార్తికి జోడీగా "వావాతియార్" అనే సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ నుంచి కృతి శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్ ని చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. పింక్ కలర్ బ్యాగ్రౌండ్ లో సిమెంట్ కలర్ స్కర్ట్ లో కృతి శెట్టిని స్టైలిష్ గా ఈ లుక్ లో ఎస్టాబ్లిష్ చేశారు. ఈ పోస్టర్ లుక్ బట్టి చూస్తుంటే సినిమా కాన్సెప్ట్ కూడా డిఫరెంట్ గానే ఉండబోతోందనే మాట వినిపిస్తోంది. టైం ట్రావెల్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథాంశం ఉంటుందంట. ఒక మొబైల్ గాడ్జెట్ ఉపయోగించి హీరో తన ప్రియురాలి కోసం టైం ట్రావెల్ అయ్యి వచ్చే కథతో ఈ సినిమా ఉంటుందంట. "లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ" అనే టైటిల్ కూడా సినిమాపై ఇంటరెస్ట్ క్రియేట్ చేసే విధంగా ఉందనే మాట వినిపిస్తోంది. అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించబోతున్నారు.

బాలికలు లైంగిక కోరికలు అణుచుకోవాలని

# కలకత్తా హైకోర్టు తీర్పు

## కొట్టేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : బాలికలు తమ లైంగిక కోరికలు అణుచుకోవాలని.. ఓ కేసు విచారణ సందర్భంగా కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ కలకత్తా హైకోర్టు గతేడాది ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ఈ కేసు తీర్పు మాత్రమే కాకుండా తీర్పు సందర్భంగా.. కలకత్తా హైకోర్టు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో తాజాగా కీలక తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలోనే ఆ వివాదాస్పద తీర్పును కొట్టివేస్తున్నట్లు తాజాగా సుప్రీంకోర్టు వెల్లడించింది. ఆ కేసులో కలకత్తా హైకోర్టు నిర్దోషిగా విడుదల చేసిన ఆ నిందితుడికి మళ్లీ శిక్షను పునరుద్ధరిస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గానూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ వ్యక్తికి.. జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో ఆ వ్యక్తి.. కోర్టు తీర్పును సవాల్ చేస్తూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించాడు. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబరులో ఈ కేసుపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు.. సంచలన తీర్పును వెలువరించింది. ఆ వ్యక్తితో సదరు బాలిక ఇష్టపూర్వకంగానే సంబంధం కొనసాగించిందని పేర్కొన్న కలకత్తా హైకోర్టు.. ఆ వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ కీలక తీర్పును జారీ చేసింది. ఈ క్రమంలోనే తీర్పు సందర్భంగా కలకత్తా హైకోర్టు.. కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం 2 నిమిషాల లైంగిక సుఖం కోసం చూసుకుంటే.. సమాజం దృష్టిలో బాలికలు పరాజితులుగా మిగిలిపోతారని.. కిశోరప్రాయ బాలికలు తమ లైంగిక వాంఛలను నియంత్రించుకోవాలంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. ఈ కలకత్తా హైకోర్టు తీర్పుపై గతేడాది పెద్ద ఎత్తున తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఆ తీర్పును, కలకత్తా హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. మరోవైపు.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. ఈ పిటిషన్లు అన్నింటిపై గతంలోనే విచారణ జరిపిన సుప్రీం కోర్టు.. కలకత్తా హైకోర్టు చేసిన సూచనలపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తీర్పులు వెలువరించే సమయంలో జడ్జిలు.. ప్రవచనాలు చెప్పరాదని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే తాజాగా సుప్రీంకోర్టు తుది తీర్పు వెలువరించింది. నిందితుడిని నిర్దోషిగా పేర్కొంటూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనబెడుతూ అతడి శిక్షను పునరుద్ధరిస్తున్నట్లు సంచలన నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా.. కోర్టులు తీర్పులు ఎలా రాయాలన్న దానిపై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది.

# జిల్లా వ్యాప్తంగా ఇద్దరు సిఐలను బదిలీలు

ఏలూరు, విశ్వంవాయిస్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఇద్దరు సిఐలను బదిలీలు చేస్తూ ఏలూరు రేంజ్ డీఐజీ ఐజి అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీచాగా 11 మంది ఎస్ఐలను బదిలీలు చేస్తూ ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు జిల్లాలో ఎం రమేష్ బాబు ప్రస్తుతం ఏలూరు రేంజ్ విఆర్ఓ ఉన్నారు ఆయనను కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా బదిలీ చేశారు కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా ప్రస్తుతం పని చేస్తున్న ఉబ్బ శ్రీనివాసరావును ఏలూరు రేంజ్ విఆర్ కు తరలించారు. ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న 11మంది ఎస్ఐలకు స్థానిక చల్లని కలిగించారు వారిలో ఏలూరు రెండో పట్టణంలో పనిచేస్తున్న షేక్ మదీనా భాషను ఏలూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్కు పెదపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న కే శుభ శేఖర్ నుఆగిరిపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు ప్రస్తుతం ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న బి సురేంద్ర కుమార్ ను ఏలూరు జిల్లా విఆర్ఓ తరలించారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్న ఆకుల మణికుమార్ను గణపవరం పోలీస్ స్టేషన్కు తరలించారు గణపవరం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న వి వెంకటేశ్వరరావును ఏలూరు జిల్లా విఆర్ కు తరలించారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పని చేస్తున్న జ్యోతిబసును ఏలూరు విఆర్ఓ తరలించి ఏలూరు విఆర్ఓ ఉన్న షేక్ జబీర్ ను జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రస్తుతం ధర్మాజీ గూడెం ఎస్సైగా పనిచేస్తున్న పల్లంగి చెన్నారావును తడికలపూడి పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు బుట్టాయిగూడెం ఎస్ఐగా పనిచేస్తున్న ఖడ్గ వెంకన్నను ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న పి నవీన్ కుమార్ ను జీలుగుమిల్లి ఎస్సైగా బదిలీ చేశారు ప్రస్తుతం ఏలూరు విఆర్ఓ ఉన్న ఎస్ఐ డి దుర్గా మహేశ్వర్ రావు ను బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు.

# నూతన ఇంధన పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన ఇంధన పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 పై రివ్యూ చేశారు. కొత్త పాలసీపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్ధేశం చేశారు. సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయని ...వాటిని సద్వినియోగం చేసుకుంటే దేశంలోనే సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి ఎపి అతిపెద్ద కేంద్రం అవుతుందని సిఎం అన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీలో 2014- 2019 మధ్య కాలంలో దేశంలోనే టాప్ లో ఉన్న ఎపి...2019 తరవాత వచ్చిన ప్రభుత్వ విధానాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని సిఎం అన్నారు. రాష్ట్రంలో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ, బయో ఎనర్జీకి ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగేలా కొత్త పాలసీ ఉండాలని సూచించారు. పర్యావరణ హితంగా, టెక్నాలజీ ఉపయోగంతో తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి సాధించేలా పాలసీ రూపకల్పనపై చర్చించారు. ఈ పాలసీ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా, వినియోగదారులకు తక్కువ ధరకే విద్యుత్ సరఫరా చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాల్లో సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను మరింత విస్తృతంగా స్టడీ చేసి కొత్త పాలసీకి రూపకల్పన చేయాలని సిఎం అన్నారు. 2029 కి, 2047 నాటికి విద్యుత్ అవసరాలు, ఉత్పత్తిని మదింపు చేసి పాలసీ సిద్ధం చేయాలని సిఎం సూచించారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రోత్సహించేందుకు తీసుకుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. రాష్ట్రంలో కనీసం 500 చోట్ల ఈవీ చార్జింగ్ స్టేషన్లు పెట్టాల్సిన ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు, సంస్థలు స్వయంగా సోలార్ విద్యుత్ ఉత్తత్తి చేసుకోవడం, తమ అవసరాలు తీరిన తరువాత మిగిలిన విద్యుత్ ను అమ్ముకోవడాన్ని సులభతరం చేసేలా పాలసీ తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో లభించే క్వార్ట్జ ఖనిజం ద్వారా సోలార్ విద్యుత్ పానెళ్ళు తయారు చేస్తారని....ఈ కారణంగా సోలార్ ప్యానెళ్ల తయారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించే అంశంపైనా దృష్టిపెట్టాలని సిఎం సూచించారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com